APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

## వేగుచుక్క వేడుకలు

2లో

## అధికారులకు ఆత్మీయ సన్మానం..

2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 31-10-2024 | సంపుటి : 15 | సంచిక : 120 | పేజీలు : 12 | వెల : 5/-

# పండగెళ్లాక

## తెలంగాణలో అరెస్ట్‌ల పర్వం!

- బీఆర్ఎస్‌పై దీపావళి బాంబులు పేల్చనున్న కాంగ్రెస్!
- కీలక అరెస్టులకు గవర్నర్ అనుమతి వచ్చేసిందా?
- అరెస్టులకు అవసరమైన గవర్నర్ పర్మిషన్ తీసుకున్నారా?
- ఏసీబీ దగ్గరకు వెళ్లిన ఫార్ములా ఈ కేసు స్కాం!
- పొంగులేటి వ్యాఖ్యలపై ఏం పీక్కుంటారో పీక్కోమన్న కేటీఆర్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణలో పొలిటికల్ బాంబులు ఈ దీపావళి ముగిసిన వెంటనే గట్టిగా పేలే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత రెండు రోజులుగా జరిగిన పరిణామాలు ప్రారంభమేనని రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో వేధింపులు ఉంటాయని పోరాటానికి అందరూ సిద్ధంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఖచ్చితమైన సమాచారం ఏదో లేకపోతే ఆయన అలా ట్వీట్ చేసి ఉండరని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. దీపావళి తర్వాత పెద్ద బాంబులు పేలుతాయని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు ఈ క్రమంలో ఆయన ఆషామాషీగా ఆ ప్రకటన చేయలేదని తెరవెనుక ఏదో జరుగుతోందని కేటీ ఆర్ ట్వీట్‌తో స్పష్టమయిందని అంచనాకు వస్తున్నారు.

**పొంగులేటి వ్యాఖ్యలపై కేటీఆర్ ఫైర్**

ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్లో పాల్గొన్నప్పుడు మాట్లాడిన కేటీఆర్ పొంగులేటి చేసిన హెచ్చరికలపై భిన్నంగా స్పందించారు. ఏం పీక్కుంటారో పీక్కోవాలని అన్నారు. పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులు చేసి చాలా

మిగతా 2వ పేజీలో...

### ఏసీబీకి ఫార్ములా ఈ కేసు స్కాం!

ఫార్ములా ఈ రేసు కోసం రూ. 55 కోట్లను నిర్వహణ సంస్థకు చెల్లించారు. ఇలా చెల్లించడానికి కనీస అనుమతులు లేవు. అంటే అనధికారికంగా చెల్లించారు. ఇది తీవ్రమైన నేరం. కేటీఆర్ మౌఖిక ఆదేశాల ద్వారానే చెల్లించామని బాధ్యుడైన సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ అంతర్గత విచారణ అధికారులకు వివరణ ఇచ్చారు. ఇప్పుడు ఈ కేసును ఏసీబీకి ఇచ్చారు. ఈ కేసు మాత్రమే ప్రత్యక్షంగా కనిపిస్తోంది. ఈ కేసును పరిగణనలోకి తీసుకుంటే కేటీఆర్‌ను అరెస్టు చేసే అవకాశాలున్నాయి. అయితే లీగల్ ప్రాసెస్ ప్రకారం ముందుగా నోటీ సులు ఇవ్వడం విచారణకు పిలవడం వంటివి చేస్తారని అనుకుంటున్నారు. ఈ రూ. 55 కోట్లు పూర్తిగా అనధికారికంగా తరలించి నవి కావడం సమర్థించుకోవడానికి లేని పరిస్థితి బీఆర్ఎస్ కు ఉంటుందని అంచనా వేస్తున్నారు.



# రేవంత్‌కు ఇందిరమ్మ రందీ!?

- ఇందిరాగాంధీ అనుభవమే రేవంత్‌ను భయపెట్టిందా?
- ఇప్పుడు తెలంగాణాకు వస్తే రేవంత్‌కు ఇదే పరిస్థితి?
- స్పెషల్ బెటాలియన్‌ను సడెన్‌గా తప్పించిన అంతరార్థం
- వారిని తప్పించి బాధ్యతలు ఆర్మ్‌డ్ రిజర్వుకు అప్పగింత!
- రేవంత్ వ్యక్తిగత రక్షణ భద్రతలో అనూహ్య మార్పులు?
- ఇంటివద్ద, సెక్రటేరియట్ వద్ద కూడా వారికే బాధ్యతలు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** రేవంత్ రెడ్డి భద్రతా వ్యవహారాలను దగ్గరుండి చూసుకునే స్పెషల్ బెటాలియన్ పోలీసులను సడెన్ గా తప్పించి ఆ బాధ్యతలను ఆర్ముడు రిజర్వు పోలీసులకు భద్రతా అధికారులు అప్పగించారు. మామూలుగా ముఖ్యమంత్రిగా ఎవరున్నా భద్రతా వ్యవహారాలను మాత్రం స్పెషల్ పోలీసులే చూసుకునే వారు. వ్యక్తిగత భద్రతతో పాటు సెక్రటేరియట్, ఇంటి దగ్గర కూడా స్పెషల్ పోలీసులే రక్షణ బాధ్యతలను చూసుకునే వారు. అలాంటిది సడెన్ గా మంగళవారం స్పెషల్ పోలీసులను రేవంత్ రెడ్డి భద్రత నుండి తప్పించి ఆర్మ్ డ్ రిజర్వ్ పోలీసులకు ఉన్నతాధికారులు అధికారులు అప్పగించారు. రేవంత్ వ్యక్తిగత భద్రతే కాకుండా ఇంటి దగ్గర, సెక్రటేరియట్ దగ్గర నుండి స్పెషల్ పోలీసులను తప్పించి మొత్తం బాధ్యతలను ఆర్ముడు రిజర్వుకు అప్పగించేశారు. ఇంతటి అసాధారణ నిర్ణయం వెనుక కారణం ఏమయ్యుంటుంది?

అది 1984, జూన్ 1-10 మధ్య పంజాబ్, అమృత్ సర్ లోని స్వర్ణదేవాలయంలో సైనిక చర్య జరిగింది. సిక్కులు ఎంతో పవిత్రంగా

మిగతా 2వ పేజీలో...

### ముందు కుర్చీ కాపాడుకో!

- సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు హితబోధ
- కాంగ్రెస్ సీనియర్లు కుర్చీ గుంజుకోకుండా చూసుకోవాలని సలహా
- కేసీఆర్ తెలంగాణ తేకపోతే రేవంత్‌కు సీఎం పదవి ఎక్కడిది?
- రేవంత్‌రెడ్డిని ఎలా డీల్ చేయాలో తెలుసన్న తన్నీరు

2లో

## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు

**విమానాల్లో ముమ్మర తనిఖీలు**

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** బుధవారం ఉదయం శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపులు రావడం కలకలం సృష్టించింది. విమానాశ్రయంలోని మూడు విమానాలకు కొత కొద్ది రోజులుగా విమానాలకు వరుస బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. ఈ క్రమంలో దీనిపై కేంద్రం దృష్టి సారించింది. అయితే, తాజాగా బుధవారం ఉదయం శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపులు రావడం కలకలం సృష్టించింది. విమానాశ్రయంలోని మూడు విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే ఇండిగో, ఎయిర్ ఇండియా విమానాల్లో సీఐఎస్ఎఫ్ సిబ్బంది తనిఖీలు చేశారు. చెన్నై వెళ్లాల్సిన రెండు ఇండిగో విమానాలకు, చెన్నై నుంచి వచ్చిన ఓ విమానంకు బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయి. వెంటనే విమానాశ్రయం సెక్యూరిటీ సిబ్బంది విమానాల్లో తనిఖీలు నిర్వహించారు. వరుస బెదిరింపు

మిగతా 2వ పేజీలో...

# కులగణన దేశానికే రోల్ మోడల్!

- సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- గాంధీ కుటుంబం మాటిస్తే ఎందరు అడ్డొచ్చినా నెరవేరుస్తుంది
- రేవంత్‌కు ప్రత్యేక గుర్తింపు లేదు, కాంగ్రెస్ పార్టీనే గుర్తింపు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** కులగణనలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్‌గా మార్చాలని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు నిచ్చారు. రాజకీయంగాఎన్ని ఒడుదుడుకులు ఎదురైనా సోనియాగాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టి తీరుతామని స్పష్టం చేశారు కులగణనపై గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్, డిప్యూటీసీఎం మల్లు భట్టి విక్రమార్క తో పాటు పలువురు మంత్రులు, పీసీసీ చీఫ్

మిగతా 2వ పేజీలో...

### రేవంత్‌కు హై'కమాండ్' బాధ్యతలు!

- కొన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని అప్పజెప్పిన అధిష్టానం
- రేవంత్ రెడ్డిని లక్కీఛార్మ్‌గా భావించి ప్రచార బాధ్యతలు
- అధిష్టానం దృష్టిలో రోజురోజుకు పెరుగుతున్న తెలంగాణ సీఎం రేంజ్!

2లో

## ఒకరు కెప్టెన్.. మరొకరు పైలెట్!

- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలోకి కాంగ్రెస్ నేతలు
- సమన్వయ సమావేశాలతో పార్టీ శ్రేణులకు మార్గనిర్దేశం
- మహారాష్ట్రలో పూర్వవైభవం సాధించే దిశగా కార్యాచరణ
- దక్షిణాదిలో పట్టు సాధించేందుకు ఏఐసీసీ వ్యూహరచన

2లో

# కారు వేటలో కాంగ్రెస్ నేతలు!

- కేసీఆర్‌తో టచ్‌లోకి వెళ్లిన ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు?
- కేసీఆర్ వారిని కలవాల్సిన అవసరం లేదన్న వార్త వైరల్?
- కేసీఆర్ సున్నితంగా వద్దని వారించినట్లు పయనీర్ పత్రికా కథనం?

**బ్యూరోచీఫ్- నీలగిరివార్త :** కేసీఆర్‌ను కలిసేందుకు ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రయత్నించారని, కానీ కేసీఆర్ వారిని కలవాల్సిన అవసరం లేదన్న వార్త సోషల్ మీడియాలో వైరలవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఇప్పటికే వచ్చిన వ్యతిరేకతను గుర్తించిన ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కేసీఆర్‌ను కలిసేందుకు ప్రయత్నాలు చేయగా కేసీఆర్ సున్నితంగా తిరస్కరించినట్లు పయనీర్ పత్రికా కథనంలో వచ్చింది. మనకు మంచి రోజులు ముందున్నాయి. ఓపికపట్టి పనిచేసుకుంటూపోతే ప్రజలే నెత్తిన పెట్టుకొని మనల్ని గెలిపిస్తారని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేసిన కేసీఆర్. కొత్త ప్రభుత్వానికి ఏడాది సమయం ఇవ్వాలని ఓపికగా ఉంటున్నామని కేసీఆర్ వారితో అన్నారట. కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రం

మిగతా 2వ పేజీలో...

# వేగుచుక్క వేడుకలు

**నీలగిరివార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
మంచిర్యాల జిల్లా మందమర్రి ఏఐటీయూసీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం ఏరియాలోని అన్నీ గనుల పై పలువురు నాయకులు ఫిట్ కార్యదర్శులు జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆవిర్భావించి 105 సంవత్సరాలు పూర్తయిందని అన్నారు. యూనియన్ బలోపేతానికి కోల్ బెల్ట్ వ్యాప్తంగా కృషి చేసిన వి.టి అబ్రహం లాంటి నాయకులు ఎందరో ప్రాణాత్యాగాలు చేసారని నరహంతకులు, కిరాయి ఏజెన్సీ గుండాల చేతిలో దారుణ హత్యకు గురయ్యారని గుర్తుచేశారు. దేశ వ్యాప్తంగా కార్మిక రంగంలో ఎన్నో హక్కులు సాధించి పెట్టిన ఘనత ఒక్క ఏఐటీయూసీకి మాత్రమే ఉందని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమం చేసిన నాయకులను ఆదర్శంగా తీసుకొని కొత్త తరం యూవత యూనియన్ లోకి రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. యూనియన్ బలోపేతానికి కృషి చుసి భావితరాలకు హక్కులు సాధించి పెట్టాలని ఏఐటీయూసీ యూనియన్ ఎప్పటికి కార్మికులకు అండగా ఉంటుందాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భీమానాధుని సుదర్శన్, జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, పి.బాణయ్య, టేకుమట్ల తిరుపతి, ఫిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, శర్మ, కల్వల శ్రీనివాస్, కుమార్, ఓదెలు, మేకల సంతు, పంగ చంద్రశేఖర్, పరిపల్లి రాజేశం, వేణు, భూమయ్య, కాసం సమ్మయ్య, కొండయ్య, చందు, భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు ఆత్మీయ సన్మానం..

**నీలగిరివార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి, సివిల్ సూపరింటెండెంట్ రవీందర్ రెడ్డి పదవి విరమణ సందర్భంగా జీఎం కార్యాలయంలో బుధవారం ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఓటు జియం ఎన్.సత్యనారాయణతో పాటు గోదావరిఖని, మందమర్రి, గోలేటి ఏరియాల అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంజీవ రెడ్డి రాధ కుమారి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ ఓ టు జి యం ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియా అభివృద్ధిలో బి సంజీవరెడ్డి తమదైన ముద్ర వేశారని అన్నారు. సంజీవ రెడ్డి తన అనుభవంతో శ్రీరాంపూర్ ఏరియాను ఉత్పత్తి ఉత్పాదకతలో అలాగే సంక్షేమ కార్యక్రమాలలో ముందు నిలిపారని గుర్తు చేశారు. అలాగే సివిల్ విభాగంలో పనిచేసి పదవీ విరమణ పొందుతున్న రవీందర్ రెడ్డికి సైతం అభినందినలని తెలుపుతూ పదవి విరమణ అనంతరం వీరి యొక్క శేష జీవితం ఆయురారోగ్య అష్టశ్వర్యాలతో ఉండాలని కోరారు. అనంతరం జిఎం సంజీవ రెడ్డి దంపతులు మాట్లాడుతూ కృష్ణ జిల్లాలో పుట్టి ఉన్నత చదువులు చదివి1889లో సింగరేణిలో ఉద్యోగం పొందినట్లు తెలిపారు. తన బాల్యం విద్యార్థి దశ వరకు మాత్రమే తను పుట్టి పెరిగిన ప్రాంతంలో సాగిందని సింగరేణిలోకి వచ్చాక సుదీర్ఘ కాలం ఉద్యోగం చేసే అవకాశం వచ్చిందని అన్నారు. ఉద్యోగంలోకి వచ్చాక సింగరేణి కార్మికులు కార్మిక ప్రాంతం ఎంతో మధురమైన అనుభవం పాఠాలు నేర్పిందని అన్నారు. తన బంధువులు స్నేహితులకు దూరంగా ఉన్న పెద్దగా బాధ కలుగలేదని నేడు పదవి విరమణ చేస్తున్న సందర్భంలో కార్మికులు, ఉద్యోగుల ప్రేమకు దూరం కావడం బాధ కలుగుతుందని అన్నారు. సేవ త్యాగాలకు ప్రతీక సింగరేణి నల్ల నేల మాత్రమే అని స్పష్టం చేస్తూ ప్రసంగం ముగించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే వెంకటేశ్వర్ రెడ్డి, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు టి.శ్రీనివాస్, ఏవీ రెడ్డి, ఏజెంట్లు శ్రీధర్, డజి యం (పి ఈ ఆర్) పి.అరవింద రావు, డీ జి యం ఐ ఈ డి చిరంజీవులు, డి జి యం సివిల్ ఆనంద్ కుమార్, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డివై.సి యం ఓ డాక్టర్ పి రమేష్ బాబు, ఏరియా సర్వే అధికారులు వెంకటేశం, డి జి యం లా శిరీష రెడ్డి, ఫారెస్ట్ అధికారి చంద్రమణి, పర్చేస్ అధికారి చంద్రశేఖర్, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, జనరల్ మేనేజర్ కార్యాల య సిబ్బంది, ఇతర అధికారులు వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# పండగెళ్లాక

మొదటిపేజీ తరువాయి..
రోజులు అయిందని కనీసం అధికారికంగా ఒక్క ప్రకటన కూడా ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. తమను ఇబ్బంది పెట్టాలని ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు పెడితే తాము న్యాయపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. అది జరిగిన రెండు రోజులకే కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. తాజాగా మరికొన్ని పరిణామాలు చోటు చేసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

**అరెస్టులకు గవర్నర్ పర్మిషన్ తీసుకున్నారా?**

పదేళ్ల పాటు అధికారంలో ఉన్న ముఖ్య నేతలు, ప్రస్తుత ప్రజాప్రతినిధులపై అరెస్ట్ వంటి కీలక చర్యలు తీసుకోవాలంటే గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఏపీలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు గవర్నర్ పర్మిషన్ తీసుకోలేదు. అందుకే ఈ అంశం రాజకీయంగా దుమారం రేగింది. సీబీఐ కోర్టు ఈ ప్రోటోకాల్ పాటించనందున చార్జిషీట్లను పరిగణనలోకి తీసుకోకుండా పెండింగ్ లో పెట్టింది. ఇప్పుడు అవినీతి కేసుల్లో గత తెలంగాణ ప్రభుత్వ పెద్దల్ని అరెస్టు చేయాలంటే గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందని ఇప్పటికే అనుమతుల ప్రక్రియ పూర్తయిందన్న ప్రచారాన్ని కాంగ్రెస్ నేతలు చేస్తున్నారు. ఏ కేసులో అరెస్టు చేస్తారు. ఎవరిని అరెస్టు చేస్తారన్నది సస్పెన్స్‌గానే ఉంది.

# ముందు కుర్చీ కాపాడుకో!

- సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు హితబోధ
- కాంగ్రెస్ సీనియర్లు తన కుర్చీ గుంజుకోకుండా చూసుకోవాలని సలహా
- కేసీఆర్ తెలంగాణ తేకపోతే రేవంత్‌కు సీఎం పదవి ఎక్కడిది?
- రేవంత్‌రెడ్డిని ఎలా డీల్ చేయాలో తెలుసన్న తన్నీరు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
నన్ను డీల్ చేయడం సంగతి తర్వాత కానీ ముందు రేవంత్ రెడ్డి తన సీఎం కుర్చీ కాపాడుకోవాలని మాజీ మంత్రి హరీశ్ రావు హితవు పలికారు. బుధవారం తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. రేవంత్‌ను ఎలా డీల్ చేయాలో? తమకు తెలుసన్నారు. రేవంత్ మాటలు విని తమ పిల్లలు ఎక్కడ చెడిపోతారోనని తల్లిదండ్రులు టీవీలు బంద్ పెడుతున్నారని రేవంత్ అబద్ధాలకు గోబెల్స్ కూడా సిగ్గు పడతారన్నారు. రేవంత్ మాటలపై ప్రజలకు నమ్మకం పోతుందన్నారు. హైదరాబాద్ కు మూడు దిక్కులా సముద్రం ఉందని చెప్తాడని, కంప్యూటర్ రాజీవ్ గాంధీ కనిపెట్టాడని అంటున్నాడని, ఇవే మాటలు నిజమని నమ్మి వాటినే రేపు పరీక్షల్లో రాస్తే వాళ్ల పరిస్థితి ఏమిటన్నారు. రేవంత్ మాటలపై సోషల్ మీడియాలో జోకులు పేలుతున్నాయని అన్నారు. దిల్‌సుఖ్ నగర్ లో విమానాలు అమ్ముతారని రేవంత్ అన్నారని గుర్తు చేశారు. మల్లన్నసాగర్ కోసం సేకరించిన భూమి 17,871 ఎకరాలైతే సీఎం రేవంత్ 50 వేల ఎకరాలు సేకరించారనిఅబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు. సేకరించిన భూమిలో 3,280 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందన్నారు. నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం కన్నా మెరుగైన ప్యాకేజీ ఇచ్చామన్నారు. 31 రకాల సాకులతో రేవంత్ రైతు రుణమాఫీని ఎగ్గొట్టారని తెలిపారు. కొడంగల్ లో ఓడితే రాజకీయ సన్యాసం అని, ఆగస్టు 15లోగా సంపూర్ణ రుణమాఫీ అని మాట ఇచ్చి రేవంత్ తప్పారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదవుతున్నా పూర్తి స్థాయి కేబినెట్ ఏర్పాటు చేసుకోలేకపోయారని, డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులు కూడా భర్తీ చేసుకోలేని అశక్తత రేవంత్ ది అన్నారు. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేసి రేవంత్ రాజకీయాలు మాత్రమే చేస్తున్నాడని మండిపడ్డారు.కేసీఆర్ తో పోల్చుకోవడం ఏమిటని ఎద్దేవా చేశారు. కేసీఆర్ తెలంగాణ తేకపోతే రేవంత్ కు సీఎం పదవి ఎక్కడిదని ప్రశ్నించారు. రేవంత్ కు సీఎం పదవి కేసీఆర్ భిక్ష అన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే బీఆర్ఎస్ కు వంద సీట్లు వస్తాయన్నారు. కాంగ్రెస్ సీనియర్లు తన కుర్చీ గుంజుకోకుండా రేవంత్ చూసుకోవాలని సలహా ఇచ్చారు. త్వరలోనే తాము సీఎం అవుతామని కొందరు లీడర్లు ప్రచారం చేసుకుంటున్నారని, ఒక మంత్రి వెళ్లి గవర్నర్ ను కలిస్తే ఇంకో మంత్రి హెలీ క్యాప్టర్ ఇవ్వలేదని అలిగాడని అది ప్రభుత్వంలోని పరిస్థితి అన్నారు. మూసీ సమీపంలో పేదలను వెళ్లగొట్టే ప్రయత్నాలకు మాత్రమే తాము వ్యతిరేకమన్నారు. కొండపోచమ్మ సాగర్ నుంచి రూ.1,100 కోట్లతో మూసీకి నీటిని తరలించేందుకు కేసీఆర్ డీపీఆర్ తయారు చేయిస్తే.. మల్లన్న సాగర్ నుంచి రూ.7 వేల కోట్లతో నీటిని తరలించే పనులకు రేవంత్ పూనుకున్నారని, ఇది కమీషన్ల కోసం కాకుండా ఇకెందుకో సమాధానం చెప్పాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వ న్యాయపోరాటంతో గచ్చిబౌలిలో 500 ఎకరాల భూమిని గెలుచుకున్నామని, ఆ భూమిని మూసీ బాధితులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ భూమిని అమ్మి రూ.10 వేల కోట్లు కొళ్లగొట్టే ప్రయత్నాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందన్నారు. మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఇచ్చిన దానికన్నా మెరుగైన పరిహారం మూసీ బాధితులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలని కోరితే స్పెషల్ పోలీసులను సస్పెండ్ చేశారని తెలిపారు. తనకు రక్షణ కల్పించే పోలీసులపైనా రేవంత్ కు నమ్మకం లేదన్నారు. స్పెషల్ పోలీస్ కానిస్టేబుళ్ల సమస్యలు తెలుసుకునే తీరిక ముఖ్యమంత్రికి లేదా అని ప్రశ్నించారు. బాపూఘాట్ లో భారీ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తే స్వాగతిస్తామన్నారు. కేసీఆర్ ఏర్పాటు చేయించిన అంబేద్కర్ విగ్రహానికి సీఎం దండం పెట్టడం లేదు, ప్రజలు దర్శించుకునే అవకాశం ఇవ్వడం లేదన్నారు. ఎగవేతల రేవంత్ రెడ్డి అని తాను అన్నందుకు బేగంబజార్ పీఎస్ లో తనపై కేసు పెట్టారని తెలిపారు. రేవంత్ రెడ్డి తప్పిదాలతో హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ డమాల్ అయిందన్నారు. రేవంత్ కు ఫుట్ బాల్ ఒక్కటే వచ్చని తనకు క్రికెట్ మాత్రమే తెలుసన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గోల్ కొట్టేది మేమే! వికెట్ తీసేది మేమే! ఈ లోపు హిట్ వికెట్ కాకుండా చూసుకో! నీ మంత్రులే నిన్ను ఔట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నరు. మూసీ నుంచి వాడపల్లికి వరకు రేవంత్ తో పాదయాత్రకు నేను రెడీ! రేపా? ఎల్లుండా ? టైం చెప్తే కేటీఆర్, నేను ఇద్దరం వస్తాం గన్ మెన్లు లేకుండా వస్తాం అన్నారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పు రూ.4,26,499 కోట్లు మాత్రమేనని.. అదే పది నెలల కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.51,188 కోట్లు అన్నారు. ఈ ఏడాది జూలై నాటికే ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ రూ.24,887 కోట్లు కాగా ఆ తర్వాత రూ.8 వేల కోట్లు తీసుకున్నారని తెలిపారు. మొత్తం కలిపి పది నెలల్లో రూ.85 వేల కోట్ల అప్పు చేశారని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు బడ్జెటేతర అప్పుల లెక్కలు చెప్పలేదని సెప్టెంబర్ లోనే కాగ్ స్పష్టం చేసిందని గుర్తు చేశారు. తెచ్చిన అప్పులను ఎందుకు ఖర్చు చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రేవంత్ బెదిరింపులకు ఎవరూ భయపడబోరన్నారు. ఫార్ములా ఈ రేసింగ్ పై ఏసీబీ విచారణా మాత్రమే కాదు ఎన్ని కేసులైనా పెట్టుకోవచ్చని అన్నారు.కేటీఆర్ ప్రశ్నించే గొంతుక అని అక్రమ కేసులతో ఆయనను ఏమీ చేయలేరన్నారు.

# రేవంత్‌కు ఇందిరమ్మ రందీ!?

మొదటిపేజీ తరువాయి..
చూసుకునే స్వర్ణదేవాలయంలో దాక్కున్న వేర్పాటువాద నాయకుడు జర్నైల్ సింగ్ బింద్రన్ వాలేతో పాటు ఆయన అనుచరులను బయటకు రప్పించేందుకు కేంద్రప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఎన్ని చేసినా ఉపయోగం లేకపోవటంతో చివరకు వేరేదారిలేక అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధి ఆదేశాల ప్రకారం మిలిటరీ సైనిక చర్యకు దిగింది. ఇందులో భాగంగానే సైనికులు దేవాలయంలోకి ప్రవేశించి వేర్పాటువాదులను వేటాడింది. వేర్పాటువాదులను సైన్యం చాలా తక్కువ అంచనావేసింది. వేర్పాటువాదుల దగ్గర అత్యాధునిక మెషీన్ గన్లు, తుపాకులున్నాయన్న విషయాన్ని ఊహించలేదు. అయితే విషయం తెలియగానే సైనికులు అప్రమత్తమై ట్యాంకులు తెప్పించి దేవాలయంపైకి కాల్పులు మొదలు పెట్టారు. దేవాలయంలోపల నుండి వేర్పాటు వాదులు, బయటనుండి సైనికులకు దాదాపు వారం రోజులు పెద్దయుద్ధమే జరిగింది. చివరకు వేర్పాటువాదుల తో పాటు యాత్రికులు మెత్తం 1592 మంది చనిపోయారు. సైనికులు కూడా 83 మంది చనిపోయారు.ఈ సైనిక చర్యకే కేంద్రప్రభుత్వం ఆపరేషన్ బ్లూస్టార్ అని పేరుపెట్టింది. దాదాపు ఆరురోజులు జరిగిన ఆపరేషన్ బ్లూస్టార్ జూన్ 8వ తేదీకి పూర్తయ్యింది. దేవాలయంలో చిక్కుకు పోయిన యాత్రీకులను వేర్పాటువాదులు రక్షణ కవచంగా పెట్టుకోవటంతోనే ఇంత మంది చనిపోయారని ప్రభుత్వం ప్రకటించింది.

సీన్ కట్ చేస్తే 1984, అక్టోబర్ 31న ఢిల్లీ, సఫ్దర్‌జంగ్ రోడ్డులోని ఇంట్లో ఉదయం 9.30గంటలకు ఇందిరాగాంధీని ఆమె అంగరక్షకులే కాల్చి చంపేశారు. అంగరక్షకుల్లో సత్వంత్ సింగ్, బియాంత్ సింగ్ అనే ఇద్దరు తమ దగ్గరున్న తుపాకులతో ఇందిరాగాంధీ శరీరంలోకి బుల్లెట్ల వర్షం కురిపించి చంపేశారు. కారణం ఏమిటంటే సిక్కులు ఎంతో పవిత్రంగా పూజించే స్వర్ణదేవాలయంలోకి సైనికులను పంపటమే కాకుండా కాల్పులు చేయించి వందలమంది మరణానికి కారణమయ్యారని ఇద్దరు అంగరక్షకులకు ఇందిరా గాంధీ మీద బాగా మండిపోయింది. అందుకనే తుపాకులతో కాల్చిచంపేశారు. అంగరక్షకులుగా ఉండటం వల్లే ఇందిరాగాంధీని కాల్చి చంపటానికి సిక్కు అంగరక్షకులకు అవకాశం దొరికిందని తర్వాత విచారణలో తేలింది. ఇపుడు తెలంగాణాకు వస్తే రేవంత్‌కు ఇంతకాలం భద్రతగా ఉన్న స్పెషల్ బెటాలియన్ పోలీసులు అందరినీ రక్షణ బాధ్యతల నుండి పూర్తిగా తప్పించేశారు ఉన్నతాధికారులు. దీనికి కారణం ఏమిటంటే గడచిన కొద్దిరోజులుగా స్పెషల్ బెటాలియన్ పోలీసులు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. ముందు స్పెషల్ బెటాలియన్ పోలీసుల భార్యలు ఆందోళన మొదలు పెట్టారు. తమ భర్తలు 26 రోజులు పనిచేస్తే కేవలం నాలుగు రోజులు మాత్రమే సెలవులు ఇస్తున్నారన్నది ప్రధాన ఆరోపణ. అలాగే తమ భర్తలతో గడ్డి పీకిస్తున్నారని, మట్టి, గుంతలు తవ్విస్తున్నారంటూ పోలీసుల భార్యలు నల్లగొండ, సిరిసిల్ల లాంటి ప్రాంతాల్లో వరసగా ఆందోళనలు చేశారు. వారం రోజుల పాటు భార్యలు ఆందోళనల పేరుతో రోడ్డెక్కిన తర్వాత చివరకు భర్తలు అంటే బెటాలియన్ పోలీసులు కూడా భార్యలకు సంఘీభావంగా ఆందోళనలకు దిగారు. స్పెషల్ పోలీసులు పెద్ద ఎత్తున ధర్నాచౌక్ లో భారీ ఆందోళనే చేశారు. పోలీసులు రోడ్డుపై ఆందోళనలు చేసినందుకు ఉన్నతాధికారులు పదిమందిపై వేటు వేయటమే కాకుండా మరో 30 మం దిని సస్పెండ్ చేశారు. దాంతో ఆందోళనలు మరింత పెరిగిపోయాయి. పోలీసులయ్యుండి రోడ్డుపై ఆందోళనలు చేసినందుకు స్పెషల్ పోలీసులను తప్పించి మొత్తం బాధ్యతలను ఆర్ముడు రిజర్వుకు. దాంతో ఆందోళనలు మరింత పెరిగిపోయిన నేపథ్యం.ఇపుడు స్పెషల్ బెటాలియన్ పోలీసులతో పాటు వాళ్ళ భార్యలు కూడా ప్రభుత్వం మీద మండిపోతున్నారు. వాళ్ళంతా రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తు బూతులు తిడుతున్నారు. వీళ్ళ ఆందోళనలకు ప్రతిపక్షాలు మద్దతుగా రంగంలోకి దిగేశాయి. దాంతో స్పెషల్ బెటాలియన్ పోలీసులు ఎప్పుడు ఏ విధంగా వ్యవహరిస్తారో? అని భయపడిన ఉన్నతాధికారులు అర్జంటుగా రేవంత్ వ్యక్తిగత భద్రతతో పాటు ఇంటి దగ్గర, సెక్రటేరియట్ దగ్గర కూడా భద్రతా వ్యవహారాల నుండి స్పెషల్ పోలీసులందరినీ తప్పించి మొత్తం బాద్యతలను ఆర్ముడు రిజర్వు పోలీసులకు అప్పగించేశారు ఇంటిదగ్గర స్పెషల్ పోలీసులు 30 మంది 24 గంటలూ రక్షణగా ఉంటారు. అలాగే సెక్రటేరియట్ దగ్గర సుమారు 60 మంది, రేవంత్ తో పాటు మరో 50 మంది 24 గంటలూ షిఫ్టు పద్ధతిలో రక్షణగా ఉంటారు. ఇంతమందిని ఒకేసారి మార్చేయటం అంటే కీడెంచి మేలు ఎంచటం అంటే ఇదేనంటారేమో?

# రేవంత్‌కు హై'కమాండ్' బాధ్యతలు

- కొన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని అప్పజెప్పిన అధిష్టానం
- రేవంత్ రెడ్డిని లక్కీఛార్మ్‌గా భావించి ప్రచార బాధ్యతలు
- అధిష్టానం దృష్టిలో రోజురోజుకు పెరుగుతున్న తెలంగాణ సీఎం రేంజ్!

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రేంజ్ రోజురోజుకు పెరిగిపోతోంది. గతంలో టీపీసీసీ అధ్యక్షుడిగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని సింగిల్ హ్యాండ్‌తో అధికారంలోకి తీసుకురావటాన్ని చూసి హైకమాండ్ ఆయనకే ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టింది. అప్పటినుంచి తనదైన స్టైల్‌లో పాలనను పరుగులు పెట్టిస్తున్నారు రేవంత్ రెడ్డి. అటు తెలంగాణ సీఎంగా బాధ్యతలు నిర్వహిస్తూనే ఇటు హైకమాండ్‌కు విధేయుడిగా ఉంటుండటంతో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని ఆయనకే అప్పజెప్పింది కాంగ్రెస్ అధిష్ఠానం. ఐతే తెలంగాణ లో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చాలామంది క్యాంపెయినర్లు ప్రచారాలు నిర్వహించినా రేవంత్ రెడ్డే సింగిల్ స్టార్ క్యాంపెయినర్‌గా పార్టీని గెలిపించే బాధ్యతను తనొక్కడి భుజాలపై వేసుకుని విజయవంతం అయ్యారు. దీంతో దేశంలో ఏ ఎన్నికలు జరిగినా రేవంత్ రెడ్డిని లక్కీఛార్మ్‌గా భావించిన ప్రచార బాధ్యతలు అప్పగిస్తోంది అధిష్ఠానం.

# ఒకరు కెప్టెన్.. మరొకరు పైలెట్!

- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలోకి కాంగ్రెస్ నేతలు
- సమన్వయ సమావేశాలతో పార్టీ శ్రేణులకు మార్గనిర్దేశం
- మహారాష్ట్రలో పూర్వవైభవం సాధించే దిశగా కార్యాచరణ
- దక్షిణాదిలో పట్టు సాధించేందుకు ఏఐసీసీ వ్యూహరచన

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
కర్ణాటక,తెలంగాణా రాష్ట్రాలలో సంచలన విజయాలు నమోదు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్రలోనూ విజయం సాధించి దక్షిణాదిన పట్టు సాధించేందుకు గట్టి కసరత్తు మొదలు పెట్టింది. కలసి వచ్చే భాగస్వామ్య పక్షాలతో సమన్వయం చేసుకుని సీట్ల సర్దుబాటు అంశంలో ఎటువంటి భిన్నాభిప్రాయాలు లేకుండా చూసేందుకు ఆ పార్టీ కార్యాచరణ రూపొందించింది. ఈ మేరకు ఏ.ఐ.సి.సి నుండి పరిశీలకులుగా నియమితులైన సీనియర్ కాంగ్రెస్ నేతలు రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి,సచిన్ పైలెట్ లు బుధవారం రోజున మహారాష్ట్ర లోని నాందేడ్ లో సమన్వయ సమావేశం నిర్వహించి లీడర్ తో పాటు క్యాడర్ కు ఎన్నికల రూట్ మ్యాప్ పై దిశా దశలు నిర్దేశించారు. ఇప్పటికే తెలంగాణా,కర్ణాటక రాష్ట్రాలలో సంచలన విజయాలు నమోదు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్ర లోనూ భాగస్వామ్య పక్షాలతో కలిసి విజయం సాధించి దక్షిణాదిలో బిజెపి దూకుడుకు ముకు తాడు వేసేందుకు గట్టి ప్రయత్నాలు మొదలు పెట్టింది. తద్వారా మహారాష్ట్ర లో కాంగ్రెస్ పార్టీకీ పూర్వ వైభవం సంతరించుకునేలా ఆ పార్టీ చేసిన వ్యహరచనను నాందేడ్‌లో జరిగిన సమన్వయ సమావేశంలో పరిశీలకులుగా వెళ్లిన కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి,సచిన్ పైలెట్ లు మార్గదర్శనం చేశారు.

# కులగణన దేశానికే రోల్ మోడల్!

మొదటిపేజీ తరువాయి..
మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గాంధీ కుటుంబం ఒక మాట ఇస్తే హరిహరాదులు అడ్డు వచ్చినా అది నెరవేర్చి తీరుతుందన్నారు. మనం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టే వారసులం అని చెప్పుకొచ్చారు. రేవంత్ కి ప్రత్యేక గుర్తింపు ఏమీ లేదు. కాంగ్రెస్ పార్టీనే గుర్తింపు ఇచ్చిందని ఆయన తెలిపారు. మీరంతా కష్టపడితేనే నాకు ఈ బాధ్యత వచ్చింది.పార్టీ ఎజెండాతోనే ప్రజల్లోకి వెళ్లాం. పార్టీ విధానాన్ని అమలు చేయడమే మన ప్రభుత్వ విధానం పని చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నా ప్రతీ క్షణం సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ క్యాడర్, లీడర్స్ మీద ఉందని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# కారు వేటలో కాంగ్రెస్ నేతలు!

మొదటిపేజీ తరువాయి..
ఈపార్టీలో ఉంటే తమకు భవిష్యత్ ఉండదని బీఆర్ఎస్‌లో తమని అకామిడేట్ చేయాలని కోరారట. అయితే దీనిని కేసీఆర్ అంగీకరించలేదట. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని దీంతో తమకు అక్కడ భవిష్యత్ లేదని తెలిపారట. రుణమాఫీతో సహా అన్ని హామీలు, పరిపాలనపై కాంగ్రెస్ పట్టుకోల్పోయిందని కేసీఆర్ వ్యాఖ్యానించారని సమాచారం.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు

మొదటిపేజీ తరువాయి..
కాల్స్ వ్యవహారాన్ని కేంద్రం సీరియస్ గా తీసుకుంది. ఈ విషయంపై కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ.. బాంబు బెదిరింపులపై లోతైన దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. ఇదిలాఉంటే.. విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ లో అప్రమత్తమైన పోలీసులు నిందితులను పట్టుకునేందుకు రంగంలోకి దిగారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం 31-10-2024



## బెల్ట్ షాప్ పై దాడి, 11-180 ఎంఎల్ బాటిల్స్ స్వాధీనం

పెద్దదోర్నాల అక్టోబర్ 30.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాలో, దోర్నాల ఎస్సై. వి. మహేష్ దోర్నాల గ్రామంలో మెయిన్ రోడ్డు పక్కన, కంచర్ల లలిత %ఎ%/0 శ్రీనివాసులు(35). సంవత్సరములు గౌడ కులమునకు చెందిన కంచర్ల లలిత తన కూల్ డ్రింక్ షాప్‌లో అక్రమంగా మద్యం అమ్ముతున్నారని, సమాచారం రాగా,వెంటనే ఎస్సై వి మహేష్ సిబ్బందితో షాపును తనిఖీ చేయగా ఆమె షాపులో11- 180ఎంఎల్ మద్యం బాటిల్స్ ఉండటం వలన, ఎస్ ఐ. వి.మహేష్ కంచర్ల లలితను అదుపులోనికి తీసుకొని లలిత వద్ద ఉన్న 11- 180ఎంఎల్ మద్యం బాటిల్ ను తదుపరి దర్యాప్తు నిమిత్తం స్వాధీనపరుచుకున్నామని ఎస్ఐ.వి.మహేష్ తెలిపారు.

## మామ, అత్తలపై,అల్లుడు కత్తితో దాడి.. ఇరువురికి తీవ్ర గాయాలు.

పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 30.

పెద్ద దోర్నాల మండలం,చింతల గిరిజన గ్రామంలో కుడుముల. హనుమయ్య అనే అతను తన భార్యను కాపురానికి పంపలేదని లేపంతో మామ భూమిని నాగన్న పై అత్త వెంకటమ్మ పై అల్లుడు కత్తితో దాడి చేయడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన ఇరువురిని దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రభుత్వవైద్యులు, డాక్టర్ అరుణ్ వైద్యం అందించారు. అనంతరము మెరుగైన వైద్యం కోసం భూమని. వెంకటమ్మను మార్కాపురం తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే పెద్ద దోర్నాల ఎస్సై.వి. మహేష కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## చింతల బోడె నాయక్ తండ గ్రామాలలో పొలం పిలుస్తుంది.

పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 30.

పెద్ద దోర్నాల మండలం, చింతల, బోడే నాయక్ తండ గ్రామాలలో వ్యవసాయ శాఖ, ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయ శాఖ అధికారి డీ. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న ఈ పంట నమోదు, ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం, కౌలు రైతు కార్డ్స్, పి.ఎం. కిసాన్, ఏ.పీ.ఎం.ఐ.పి.పథకాల ను గురించి రైతులకు తెలియజేశారు. మిరప, పత్తి పంటలను సందర్శించి సస్యరక్షణ చర్యల గురించి తెలియజేయడం జరిగిందన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలోవి. ఏ. ఏ.పరిపూర్ణ, ఏ.పీ.సీ. ఎన్. ఎఫ్. సిబ్బంది రాజయ్య, హనుమంతు, కాశయ్య, హాని మీ బాయ్, రాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డికి బిజెపి నాయకులు ఘన సన్మానం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 30.

రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి, మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆనం. నారాయణ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా ఒంగోలులోని ఎన్. ఎస్.పి. గెస్ట్ హౌస్ లో ప్రకాశం జిల్లా సమన్వయ కమిటీ సభకు విచ్చేసిన సందర్భంగా, ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి ఎనుముల. నాగేశ్వరరావు పెద్దదోర్నాల మండలం బిజెపి అధ్యక్షులు సురవరం.గండి వీరారెడ్డి లు పూలమాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి ఎనుముల. నాగేశ్వరావు మాట్లాడుతూ జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం ద్వారా అందరికీ మంచి చేయాలని ప్రభుత్వం అందించే ప్రతి పథకం ప్రజలందరికీ అందే విధంగా చూడాలని మంత్రిగారిని కోరారు. వీటితోపాటు పెద్ద దోర్నాల మండల బిజెపి అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త

పెద్ద దోర్నాల మండలం, కొత్తూరు గ్రామం సమీపంలోని మోట్ల మల్లికార్జున్ పురం వద్ద ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాలయ్యాయి. క్షతగాత్రులను దోర్నాల ప్రభుత్వ వైశాలకు తరలించి వైద్య చికిత్సలు నిర్వహిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నల్లమల ఘాట్ రోడ్డు విస్తరణ చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరడమైనది

పెద్ద దోర్నాల నీలగిరి వార్త

దోర్నాల ఆత్మకూర్, దోర్నాల శ్రీశైలం నల్లమల ఘాట్ రోడ్డును, విస్తరణ చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలి. సిపిఐ ఎంఎల్ మాస్ లైట్ ప్రజాపంద ఉమ్మడి జిల్లా నాయకుడు వై. ఆశీర్వాదం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైనది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోర్నాల ఆత్మకూర్, దోర్నాల శ్రీశైలం నల్లమల విస్తరణ చేయకపోవడం భారీగా యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, నిరంతరము వీఐపీల వాహనాలు రోడ్ల పై రద్దీగా ఉంటాయని, జిల్లా కలెక్టర్లు జిల్లా ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గం వీఐపీలు, దోర్నాల ఆత్మకూరు రోడ్డు దట్టమైన నల్లమల అడవుల్లో భారీ వర్షాలు కురవడంతో నల్లమల ఘాట్ రోడ్లు గుంతల మయముతో, వాహనాలు చిన్నగా పోవాల్సి వస్తుంది. వన్నె మృగాల భయం తో ప్రాణాన్ని అరచేతుల పెట్టుకొని వాహనదారులు, వాహనాలు నడపాల్చి వస్తుంది, లక్షల, వేల మంది శ్రీశైల పుణ్యక్షేత్రానికి ప్రయాణిస్తుంది, భారీ వాహనాలు వస్తుంటాయి. నంద్యాల జిల్లా కలెక్టర్, శ్రీశైలం నియోజకవర్గం అధికారులు ప్రజాప్రతినిధులు తాకిడి ఎక్కువగా రోడ్డుపై ఉంటుంది. కేంద్ర ప్రభుత్వంబెంగళూరు నుండి జాతీయ రహదారి కర్నూలు మీదుగా ఆత్మకూరుకు వెంకటాపురం వరకు జాతీయ రహదారి శాంక్షన్ చేయబడింది. నల్లమల ఘాట్ రోడ్డు వాహనాలు నడవాలంటే అనేక ఇబ్బందులతో వాహన శోధకులు వాహనాలు నడుపుతున్నారు. ఈ రోడ్లన్నీచాలా బాధాకరంగా ఉన్నాయి. జాతీయ రహదారిపై నిత్యం వేలాది మంది భక్తులు దోర్నాల మీదుగా శ్రీశైల పుణ్యక్షేత్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. పెద్ద సంఖ్యలో సరుకు రవాణా వాహనాలులారీలు,కార్లు, మోటార్ సైకిల్ లు,ఆటోలు తిరుగుతుంటాయి. అలాంటి రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ఇబ్బందులు తప్పవు. మరియు విజయవాడ నుండి దోర్నాల, గణపతి వరకు జాతీయ రహదారిని రోడ్లు ఏర్పాటు చేయడం జరిగింది. గణపతి నుండి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నల్లమల ఘాట్ రోడ్డు సుమారు 5%శీ% కిలోమీటర్ల దట్టమైన అడవుల్లో రోడ్డు ఇరుకుగా ఉండటంతో, రోజుకు 150 నుండి 200 వరకు ఆర్టీసీ బస్సులు, వందల వాహనాలు నిరంతరం ఘాట్ రోడ్ లో తిరుగుతున్నప్పుడు డ్రైవర్లు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని వాహనాలు నడపాల్సి వస్తుంది. ఎంతో మంది ఘాట్ రోడ్లో ప్రాణాలు పోగొట్టుకున్న వాళ్లు,యాక్సిడెంట్లు జరిగి కాళ్లు చేతులు విరిగిన వాళ్లు, చాలామంది ఉన్నారు. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పుణ్యక్షేత్రానికి వచ్చే ప్రజల ప్రాణాలను కాపాడాలని,తక్షణమే కేంద్ర ప్రభుత్వాలు ఆత్మకూరు నుండి దోర్నాల, ఘాట్ రోడ్డును దోర్నాలనుండి శ్రీశైలం వరకు విస్తార్నం ( వెడల్పు) చేసి రోడ్డును వేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో గురువారము వై. ఆశీర్వాదం కోరారు. ఐ యఫ్ టి యు మండల అధ్యక్షులు, కార్యదర్శి వై శీను, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, షేక్షావలి, శివాని, ఆటోమొబైల్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఏ. బెన్ హర్,నాగ మల్లికార్జున,అప్పలకొండ, తోటమాలి కాంటాక్ట్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గోపాల్ నాయక్, బాబు సమ్మద్, మల్లేష్, రాజు నాయక్,శ్రీను, కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంఘం నాయకులు కుడుముల వెంకటేశం, గంగన్న, భ్రమరాంబ పార్వతి,మల్లమ్మ, లక్ష్మీదేవి, వీరమ్మ, పోతమ్మ, ఆలూరు సీతారామరాజు ఆదివాసి చెంచు గిరిజన సంగం దోర్నాల మండల అధ్యక్షులు గంగసాని. వెంకటేశం, పి కిరణ్,చిన్న నాగన్న,బయన్న లు వినత పత్రంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## అగ్నిమాపక శాఖ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం

### దీపావళి పండగ సందర్భంగా అగ్నిమాపక జిల్లా అధికారి ఆధ్వర్యంలో ప్రజలకు పలు సూచనలు.. టపాకాయలు కాల్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

దీపావళి పండుగ సందర్భంగా టపాకాయలు కాల్చే ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుధాకర్ తెలిపారు. బుధవారం అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. టపాకాయలు కొనే ముందు కూడా నాణ్యత గలవి కొనుగోలు చేయాలని సూచించారు. లైసెన్సు కలిగిన వ్యాపారుల వద్దనే టపాకాయలు కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రజల మధ్యన టపాకాయలు కాల్చవద్దని కాళీ స్థలంలో కాల్చాలని సూచించారు. టపాకాయలు కాల్చే ముందు చిన్న పిల్లలు ఉంటే జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. టపాకాయలు కాల్చిన తర్వాత మళ్లీ పాత వాటిని కాల్చవద్దని తెలిపారు. టపాకాయలు ఒకదాని తర్వాత ఒకటి కాల్చాలని అన్ని ఒకేసారి కాల్చవద్దు అన్నారు. టపాకాయలు కాల్చే ముందు దూరం గా ఉండేటట్లు చూసుకోవాలని పేర్కొన్నారు. ఇంటిలోపట టపాకాయలు కాల్చవద్దని, బయట కాల్చాలన్నారు. మండే స్వభావం గల ప్రాంతాల్లో టపాకాయలు కాల్చవద్దన్నారు. టపాకాయలు కాల్చినప్పుడు అనుకోకుండా సంఘటన జరిగితే వెంటనే గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించాలన్నారు. ఆనందంతో దీపావళి ఉత్సవాలను జరుపుకోవాలని అపశృతులు దొరలకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలను ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో పట్టణ అగ్నిమాపక శాఖ అధికారి సయ్యద్ మహమ్మద్ అలీ అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్ బాధ్యతల స్వీకరణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కొత్తగా బదిలీ పై వచ్చిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్ మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. పదవి బాధ్యతల స్వీకరణకు ముందు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డి.శ్రీనివాస్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలను అందించారు. అనంతరం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## ప్రజలకు దీపావళి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతి నిది

ఏలూరు జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు మరియు మీడియా మిత్రులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో దీపావళి పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దీపావళి పర్వదినం సిరుల తల్లి లక్ష్మీదేవి కృపాకటాక్షాలు ప్రతి ఇంటిపై కురిసి, ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. రైతులు, యువత, మహిళలకు కూటమి ప్రభుత్వంలో కొత్త అవకాశాలు కల్పిస్తూ వారు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎల్లప్పుడు తన అండదండలు ఉంటాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భరోసా ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ దీపావళి కానుకగా దీపం పథకం ద్వారా అక్కాచెల్లెమ్మలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లులను ఉచితంగా అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల జీవితాల్లో నూతన వెలుగులు నింపారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఈ దీపావళి పండుగ కష్టాల చీకట్లు తొలగిపోయి, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. చిన్నారులు, యువత బాణసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యువతకు సూచించారు.

## మాచాని రఘునాథ్ వాల్మీకి సంక్షేమ భవనానికి కేటాయించిన స్థలాన్ని సందర్శించినాడు

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (30 అక్టోబర్)

వాల్మీకి వనభోజన సమితి నాయకులను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ వాల్మీకుల సంక్షేమ కార్యక్రమాల నిమిత్తం ఎమ్మెల్యే స్థలాన్ని కేటాయించడం, కేటాయించిన స్థలాన్ని వాల్మీకులందరూ కలసి సంక్షేమ భవన నిర్మాణ సాధనకు ఐకమత్యంతో చేస్తున్న ప్రయత్నాలను చూస్తుంటే ఆనందంగా ఉందని తెలయజేస్తూ.. ఈ వాల్మీకి సంక్షేమ భవన నిర్మాణ సాధనకు తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలియజేశారు.తమ భవన నిర్మాణ సాధనకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలియజేసినందుకు మాచాని రఘునాథ్ వాల్మీకి సంక్షేమ సంఘం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము..

## రోడ్డు మధ్యలో కరెంటు పోల్ ప్రజల ప్రాణాలకు ముప్పు

ఎమ్మిగనూరు నీలగిరి వార్త(30 అక్టోబర్ )

ఎమ్మిగనూరు పట్టణంలో బస్టాండ్ దగ్గరలో రాజేశ్వరి లాడ్జి ముందుగా గల రోడ్డుకు మధ్యలో ఉన్న కరెంటు పోల్ అటుగా వస్తున్న పొక్లెన్ ఢీకొట్టడంతో కరెంటు పోల్ డ్యామేజ్ అయ్యి క్రిందకు ఓరగడం వలన కరెంట్ షాక్ తో వాహనాలకు, ప్రజలకు ప్రాణాలకు ముప్పుందని బిఎస్ఎస్ ఎమ్మిగనూరు కార్యదర్శి ప్రసన్నకుమార్ ఆవేదన వ్యక్తం చేశాడు ఇంతటి ప్రధాన రహదారి గల రోడ్డుకు మధ్యలో కరెంట్ పోల్ ఎలక్ట్రికల్ అధికారులు ఎలా ఏర్పాటు చేస్తారన్నారు ఇంతటి జన సమూహమున్న ప్రాంతంలో కరెంటుతో చలగాటమాడుతున్నారని మండిపడ్డారుఈ రోడ్డు స్థలాన్ని రాజేశ్వరి లాడ్జ్ ఆక్రమించుకోవడం వలనే ఇరుకుగా ఉందన్నారు అంతే కాకుండా ఆర్టీసీ ప్రభుత్వ స్థలంలో రోడ్డు వరకు షాపులు ఏర్పాటు చేసి మరియు ఖాళీగా ఉండే స్థలంలో హోటళ్లకు పర్మిషన్లు ఇస్తూ రోడ్డును మరింత ఇరుకుగా చేశారన్నారు,రాజేశ్వరి హోటల్, ఆర్టీసీ నిర్ణయాలపై బిఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ సమస్యల పట్ల సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేస్తూ, ప్రజల ప్రాణాల సంరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తామని మాట్లాడారు.

## పోక్స్ కేసులో నిందితుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన హద్నూర్ పోలీసులు

- నిందితుని 14 రోజుల రిమాండ్ కు తరలించిన జహీరాబాద్ కోర్టు
- జక్కుల హన్మంత్, జహీరాబాద్ రూరల్ సీఐ వెల్లడి

జహీరాబాద్ నీలగిరి వార్త 30:
హద్నూర్ పోలీస్ స్టేషన్‌లో సెక్షన్:65 (1) ఆఫ్ బిఎన్ఎస్ సెక్షన్ 5(%శ్రీ%) ఆర్ డబ్ల్యూ 6పొక్స్ ఆక్ట్ -2012 లో నమోదు అయినా రేప్, పోక్స్ కేసులో నిందితుడు అయినా వినీల్ అలియాస్ కొనిగేరి వినీల్ కుమార్ తండ్రి : కీర్తిశేషులు చంద్రప్ప, వయస్సు:19 సం.లు, కులం: ఎస్. సి. మాదిగ, వృత్తి: కూలి పని, నివాసము: ఇంటి నంబర్ 2-11 జీవంగి గ్రామము, బషీరాబాద్ మండలంను జహీరాబాద్, నాల్కల్ మండలంకు చెందిన 15 సంవత్సరాల మైనర్ బాలిక మీద అత్యాచారం చేసినట్లు నేరం రుజువుకాగా కేసు విచారణ అధికారి రూరల్ సి ఐ జక్కుల హన్మంత్ బుధవారం తేది 30/10/2024 అరెస్ట్ చేసి కోర్ట్ కు పంపంపగా, జహీరాబాద్ కోర్ట్ 14 రోజులు రిమాండ్ విధించగా అతని కంది జైలు కు పంపినారు.

## నూతన ఎస్ఐ రాజశేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపిన న్యాల్కల్ మండల బీజేపీ నాయకులు

జహీరాబాద్ నీలగిరి వార్త 30:
జహీరాబాద్ డివిజన్ పరిధిలోని హద్నూర్ పోలీస్ స్టేషన్ సబ్ -ఇన్స్పెక్టర్ గా నూతనంగా వచ్చిన రాజశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన న్యాల్ కల్ మండలం బీజేపీ అధ్యక్షులు ఓంకార్ యాదవ్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు శివాజీ రావు పాటిల్, మండలం ప్రధాన కార్యదర్శి మల్లేష్, విష్ణు, సునర్ పాండు, పాటిల్, రామ్ రెడ్డి, బిసి సంఘం మండలం అధ్యక్షులు శివ రాజ్, నర్సప్ప, బసప్ప, అరుణ్ గౌడ్, వీరా రెడ్డి, విజయ్ పాటిల్, నర్సింలు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల విజయ సంబరాలు

ఎల్కతుర్తిమండలం నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ చార్జీలను పెంచాలన్న విజ్ఞప్తి కి వ్యతిరేకంగా ప్రజల తరపున బీఆర్ఎస్ పార్టీ పోరాడి విద్యుత్ చార్జీలు పెంచకుండా విజయాన్ని సాధించింది. ఈఆర్సీ పై ఒత్తిడి తెచ్చి సామాన్యులపై అధిక ధరల భారం మోపకుండా చూసిన నేపథ్యంలో ఈ విజయాన్ని ప్రజలకు తెలిపేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల నాయకులు సమావేశం నిర్వహించి ప్రజలకు పత్రిక ముఖంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి చెవుల కొమురయ్య దేవేందర్ రావు బాబురావు .పోచయ్య. ఎంకె యాదవ్. రవి యాదవ్ గోపగాని తిరుపతి బరీదుల రాజిరెడ్డి శ్రీపతి సంపత్ రాజారెడ్డి సుర సాంబరాజు పాటి భగవాన్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా

నీలగిరి వార్త ప్రతినిధి
దీపావళిని పురస్కరించుకొని హైదరాబాద్ నగరంలో ఈరోజు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా . ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ దీపావళి చెడుపై మంచి, చీకటిపై వెలుగు సాధించిన దానికి ప్రతీకగా నరకాసురుని సాధిం చినందుకు సంతోషంగా దీపావళి జరుపుకుంటారని ఉప్పల శ్రీనివాస్ గుప్తా రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఉజ్వల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అయ్యప్పస్వాములు

జహీరాబాద్ నీలగిరి వార్త 30:
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, నిరంతర శ్రామికుడు, ఏ ఆపదలో ఉన్న అన్న అనగానే నేను ఉన్నాను అని ధైర్యం చెప్పే నాయకుడు జహీరాబాద్ పార్లమెంట్ స్థాయిలో ఎన్నో మెడికల్ క్యాంపు లు పెట్టి ఎంతో మంది నిరుపేదల గుండెల్లో స్థానం సంపాదించుకుని, ఎంతో మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు, ఎంతో మంది మెడికల్, ఇంజనీరింగ్, నిరుపేద విద్యార్థులకు తనవంతుగా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ జహీరాబాద్ ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న మా యువనాయకులు జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు ఇంకా ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని, వారు రాజకీయంగా ఉన్నతంగా ఉండాలి అని కోరుకుంటూ జహీరాబాద్ అయ్యప్ప గురుస్వాములు రాజశేఖర్, గోల్ల భాస్కర్, రవి మోహన్, జగన్నాథ్ రెడ్డి, కొండల్ రెడ్డి, చందూ సాబ్నే వారు మరియు అయ్యప్ప స్వాముల అధ్వర్యంలో

ఈరోజు ఉదయం అయ్యప్పస్వామి వారికి ఘనంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం రాజశేఖర్, రవిమోహన్ మరియు టీం ఆధ్వర్యంలో జహీరాబాద్ టౌన్ అయ్యప్ప స్వామి మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ పీఫ్, ఇఎస్ఐ వెంటనే జమ చేయాలి...!

- పీఫ్ విత్ డ్రాల్ సమస్యను పరిష్కరించాలి
- 01.11.2024 నుండి ఆందోళనలు, నవంబర్ 13 నుండి సమ్మె
- కమిషనర్ కి సీఐటీయూ వినతి, సమ్మె నోటీస్ అందజేత



జహీరాబాద్ నీలగిరి వార్త 30:
జహీరాబాద్ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులను వెంటనే జమచేయాలని, పీఎఫ్ విత్ డ్రా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం, సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సమస్యను 13వ తేదీ లోపు పరిష్కరించకుంటే సమ్మెకు వెళతామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ అన్నారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ గత అనేక సందర్భాల్లో పి.ఎఫ్ విత్ డ్రా సమస్యపై ఆందోళన నిర్వహించిన పరిష్కరించకుండా, డబ్బుల్ని జమ చేయకుండా నిర్లక్షంగా వ్యవహరించడాన్ని నివసిస్తూ నవంబర్ ఒకటో తేదీ నుండి ఆందోళనలు చేపడతామని, 13 తర్వాత సమ్మెలోకి వెళతామని అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ (సీఐటీయూ)నాయకులు యశోద, మోహన్, చంటి, కాంతమ్మ, సిద్దమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 18,500 కోట్ల విద్యుత్ భారాన్ని ఆపడంలో విజయాన్ని సాధించినందుకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల సంబరాలు

జహీరాబాద్ నీలగిరి వార్త 30:
ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ బోర్డు కు బిఆర్ఎస్ ఇచ్చిన విజ్ఞప్తి మేరకు కరెంటు రేట్లు పెంచకుండా పెంచే నిర్ణయాన్ని ఉప సర్వించుకోవడాన్ని స్వాగతిస్తూ దీనిని బిఆర్ఎస్ విజంగా భావిస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు, స్థానిక శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు పిలుపుమేరకు జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, బాణాసంచాలు కాల్చి సీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బి అర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ కరెంటు చార్జీలు పెంచడం వల్ల పేదల పైన భారం పడుతుందని భావించిన బి అర్ ఎస్ పార్టీ అధినేతలు కేసీఆర్, కేటీఆర్, మాజీ విద్యుత్ శాఖ మంత్రివర్యులు జగదీష్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదన్ చారి లు ముందస్తుగా ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిటీ బోర్డుకు విన్నవించడం జరిగిందని తెలిపారు. దాని ఫలితంగా పేదల పైన పెను భారం తగ్గిందని ఇది బిఆర్ఎస్ విజయమని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, మోగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, ఇప్పెపల్లి పాక్స్ చైర్మన్ మచెందర్, సీనియర్ నాయకులు నామ రవి కిరణ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి మోహన్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

## 250 పడకల ఆసుపత్రిగా మార్చడం చాలా సంతోషకరమైన విషయం

విద్య వైద్యము అందించడమే కాంగ్రెస్ పార్టీ యొక్క లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి

ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి
ఎల్కతుర్తి మండల కేంద్రంలో, ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన ఉద్యమ నాయకులు హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మత్యులు పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం, మంత్రి పొన్నం ప్రభాకర్ చొరువ తో హుస్నాబాద్ లోని వంద పడకల ఆసుపత్రిని 250 పడకల మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు, ఎల్కతుర్తి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ శాసన సభ్యులు, రాష్ట్ర రవాణా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చొరవతో హుస్నాబాద్ లోని 100 పడుకల ఆసుపత్రిని 250 పడకల ఆసుపత్రిగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చాలా హర్షించదగ్గ విషయమని హుస్నాబాద్ ఆసుపత్రి 100 పడకల నుండి 250 పడకల ఆసుపత్రి గా మార్చడానికి 82.00 కోట్ల రూపాయలను విడుదల చేసి దీపావళి కానుకగా హుస్నాబాద్ ప్రజలకు వైద్య సేవలకు దూర ప్రాంతాలకు ప్రైవేట్ కార్పొరేట్ హాస్పటల్ దీటుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ప్రవేట్ కార్పొరేట్ హాస్పిటలకు వెళ్లకుండా హుస్నాబాద్ పట్టణంలోని అన్ని సౌకర్యాలతో మరో 150 పడకలను పెంచడం ఈ మేరకు రాష్ట్ర హెల్త్, మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నిధులు విడుదల చేస్తూ పరిపాలన అనుమతులు జారీ చేయడం చాలా సంతోషకరమైన విషయం అని పొన్నం ప్రభాకర్ గౌడ్ హుస్నాబాద్ శాసన సభ్యులుగా ఎన్నిక అయ్యాక వేగంగా అభివృద్ధి చెందుతున్న హుస్నాబాద్ అని అన్నారు హుస్నాబాద్ ఆసుపత్రి ని 250 పడకల ఆసుపత్రి గా మార్చడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి అభివృద్ధి లక్ష్యంగా దూసుకుపోతున్నటువంటి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి కృతజ్ఞతలు తెలుపు తున్నానని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి తో పాటు మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి, మాజీ యూత్ మండల అధ్యక్షులు అంబాల స్వామి మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, శనిగరపు స్వరూప వెంకటేష్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి,బావుపేట్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని రవీందర్, పెంచికల పేట గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, ఇందిరానగర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రమేష్, సీనియర్ నాయకులు అక్తర్ డాక్టర్ బొల్లె పోగురమేష్ వైసిసి సారయ్య, కామ్రుద్దిన్ డాక్టర్ ప్రభాకర్ ప్రకాష్ జగన్ యూత్ కాంగ్రెస్ నాయకులు గొడిశాల వినయ్ వెంకట్ సాహు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆర్టీసీ సిబ్బందికి ప్రగతి చక్ర పురస్కారాల అందజేత

- పదవి విరమణ పొందుతున్న బి రామ్ ఎడిసి కి సన్మానించిన అధికారులు

జహీరాబాద్ నీలగిరి వార్త 30:
జహీరాబాద్ ఆర్టీసీ డిపో గ్యారేజ్ ఆవరణలో సెప్టెంబర్ - నెల లో ఉత్తమ ప్రతిభ కనబరచిన సిబ్బందికి ప్రగతి చక్ర పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, గ్యారేజ్ ఇంచార్జ్ బంగి నాయక్ అవార్డు గ్రహీతలను ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో సూపర్వైజర్ లు సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తర్వాత పదవి విరమణ పొందుతున్న బి రామ్ ఎడిసి కి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి సన్మాన కార్యక్రమంలో బి రామ్ ని శాలువాల పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ జహీరాబాద్ డిపో కు చెందిన సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

ఎల్కతుర్తి మండల నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ కూడలిలో ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళన కరపత్రాలను మండల కన్వీనర్ బొంకూరి రాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు మంద రమేష్ మాట్లాడుతూ మెజార్టీ ప్రజలైన బీసీ ఎస్సీ ఎస్టీ మరియు మైనారిటీల శ్రామిక ప్రజల శ్వేదంతో రక్తంతో తడిచిన నేల మన తెలంగాణ భూమి ఈ భూమిపై మనకు విలువ లేదు గౌరవం లేకుండా కడజాతి ప్రజలుగా చూడబడుతున్నాం ఆర్థిక సామాజిక రాజకీయ సమానత్వం లేకుండా అణిచివేయబడుతున్నాం.అణగారిన వర్గ ప్రజలను దుఃఖం నుండి విముక్తి చేయడానికి ఏర్పడిన పార్టీ ధర్మ సమాజ్ పార్టీ అన్నారు .అందరికీ నాణ్యమైన ఉచిత విద్య వైద్యం ఉపాధి అర్హులైన వారందరికీ ఒక ఎకరం భూమి నాలుగు గదుల ఇల్లు సాధన కొరకై ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధం చేయబోతుందన్నారు .నవంబర్ 3న ఆదిభట్లలో జరిగే కార్యకర్తల మహాసమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంద రమేష్ ధర్మ స్టూడెంట్ యూనియన్ జిల్లా కన్వీనర్ ఠాగూర్ మండల కన్వీనర్ బొంకూరి రాజు ముఖ్య నాయకులు ఎల్తూరి రాజేష్ మరియు జనగాని సురేష్ లు పాల్గొన్నారు.

## బట్టల షాప్‌ను ప్రారంభించిన సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్

జహీరాబాద్ నీలగిరి వార్త 30:
జహీరాబాద్ పట్టణంలోని దీపావళి పండుగ సందర్భంగా బుధవారం బ్లాక్ రోడ్లో యోలో 2 మెన్స్ వేర్ షాపును తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ప్రారంభించారు. యోలో మెన్స్ వేర్ షాప్ యజమాని రాంరాజ్, వర్మ, కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులను పూలమాల శాలువకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తక్కువ ధరకు నాణ్యమైన దుస్తులు అందించి ప్రజల మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలి.

**నియోజకవర్గం ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:- వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని మాజీ మంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. దీపావళి సందర్భంగా ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని మాజీ మంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆకాంక్షించారు.

# సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే పై శిక్షణ కార్యక్రమం

**ముఖ్యఅతిథిగాహాజరైన ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 30

మునగాల:ప్రభుత్వ ఆదేశాల మేరకు మునగాల మండలకేంద్రంలోని రైతువేదిక లో ఎన్యుమరేటర్ మరియు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించ నైనది నవంబర్ 1 నుండి 3 తారీకు వరకు ఇండ్ల జాబితా తదుపరి నవంబర్ 6 తేదీ నుండి శిక్షణ పొందిన ఎన్మరేటర్లు ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తారు ఏ ఒక్క నివాసగృహం కూడా మిస్ కాకుండా 100% సర్వే పూర్తి చేయాల్సిందిగా తెలపనైనది ఇట్టి శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ ఆర్డీవో శ్రీ సిహెచ్ సూర్యనారాయణ, హాజరై తగు సూచనలు జారీ చేశారు, ఈ శిక్షణ జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ శ్రీ రమేష్, చే శిక్షణ ఇవ్వడం జరిగినది ఈకార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, మండల వ్యవసాయఅధికారి బుంగరాజు, ఎంపీఓ శ్రీనివాస్, ఏపీఓ శైలజ రెవిన్ ఇన్స్పెక్టర్ రామారావు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సమగ్ర ఇంటింటి సర్వపై సమీక్ష

**ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్**

దేవరకొండ నీలగిరి వార్త

ప్రతి ఇంట సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సమగ్ర ఇంటింటి సర్వే చేపట్టడం కోసం సంసిద్ధంగా ఉండాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ యన్నం సుదర్శన్ అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు మున్సిపల్ వార్డు ఆఫీసర్స్ అధికారులతో బుధవారం సానిక టీటీడీ కల్యాణ మండపంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి సమీక్ష సర్వే నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన సర్వే సమన్వయంతో పనిచేసి పూర్తిచేయాలని తెలిపారు. అందుకు సంబంధించినటువంటి సర్వే వివరాలను ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# నూతన వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తంనీ మర్యాదపూర్వకంగా కలిసిన కత్తి వీరన్న

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 30

మునగాల: తెలంగాణరాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన గౌరవ ప్రొఫెసర్ ఇటి కాల పురుషోత్తం,ని ఉస్మానియాయూనివర్సిటీ జేఏసీ చైర్మన్ బహుజనవిద్యార్థిసంఘం రాష్ట్రఅధ్యక్షులు కత్తి వీరన్న, మర్యాద పూర్వకంగా,కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు, ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి నాగేష్, ఎస్సీ, ఎస్టీ, విద్యార్థిసంఘంరాష్ట్ర అధ్యక్షులు మంద స్వామిమాదిగ, తెలంగాణ సోషలిస్ట్ విద్యార్థి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మల్లెపాక సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులకు భంగం కలిగించవద్దు: తహసిల్దార్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 30

మునగాల:సమాజంలో పౌరుల హక్కులకు భంగం కలిగించవద్దని మునగాల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు అన్నారు. మండల పరిధిలోని నరసింహులగూడెం గ్రామంలో బుధవారం అధికారులు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు.ఈసందర్భంగా తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. పౌర హక్కులకు భంగం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.కులవివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు, వర్గాల వారు సోదర భావంతో, కలిసిమెలిసి మెలగాలని సూచించారు. సమాజంలో కుల ప్రతివివక్షను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాపరాజు రామారావు,పంచాయతీ సెక్రెటరీ ఉదయ్, అంగన్వాడీ టీచర్స్, ఆశావర్కర్స్, గ్రామ పెద్దలు, ఎస్సీ కాలనీ యువత, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ యన్నం సుదర్శన్‌ను సన్మానించిన పద్మశాలి సంఘం

**మార్కండేయ స్వామి దేవాలయం కమిటీ**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా విచ్చేసిన యన్నం సుదర్శన్‌ను దేవరకొండ పద్మశాలి సంఘం నాయకులు బుధవారం శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖలలో పద్మశాలీలు ఉన్నత స్థానంలో కొనసాగి భవిష్యత్తులో మరెన్నో పదవులను పదోన్నతులను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి రఘురాములు, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు గాజుల రాజేష్ గాజుల మురళి భక్త మార్కండేయ స్వామి దేవాలయం అధ్యక్షులు జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి మసన మణిదీప్, కోశాధికారి చేరుపల్లి యల్లయ్య, ఏలే యాదయ్య, పులిజాల ఆదిత్య ముసిని అంజన్, అంకం చంద్రమౌళి, పున్న బిక్షమయ్య, రావిరాల వీరయ్య ,గంజి శ్రీనివాస్, పున్న గోవర్ధన్, వనం శీను పోస్టల్, మసన యాదగిరి, వైభవ్ శ్రీను, జూలూరు జ్యోతి బస్, చిలివేరు నాగరాజు, చేరుపెల్లి బాలరాజు, పగిడిమర్రి సాయి, పున్నవెంకటేష్ నేత, వనం సుజాత ,చెరుపల్లి జయలక్ష్మి, వనం జ్యోతి, పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం పంపిణీ

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎక్సైజ్ శాఖ బీసీ సంక్షేమ శాఖవారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పంపిణీ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరి క్షేమం గురించి ఆలోచిస్తుందని. తెలిపారు కల్లుగీత కార్మికుల భద్రత, ఆరోగ్యం, క్షేమం అన్నింటిని పరిగణలోకి తీసుకొని కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేస్తున్నాం. అన్నారు గీత కార్మికులకు అవసరమైన సహాయం అందించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. చెట్లపై పనిచేస్తున్న కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షక కవచం కిట్లు అందించడం జరుగుతోందని చెప్పారు .ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ నాయక్ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, సీపీఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహా రెడ్డి, డాక్టర్ వేణుధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మాజి ఎంపీపీ జాని యాదవ్,మాజి జెడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,గోవింద్,మాజి జెడ్పిటిసి బుజ్జి లచ్చిరాం నాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్,కృష్ణయ్య, సీనియర్ నాయకులు తిపార్తి రూక్మా రెడ్డి, హన్మంతు వెంకటేష్ గౌడ్,శీరందాస్ కృష్ణయ్య,మాజి సర్పంచులు పాప నాయక్, దొండేటి మల్లా రెడ్డి,రాజు నాయక్,రంగయ్య గౌడ్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, జైపాల్ నాయక్,అశోక్, లక్ష్మణ్, రమేష్ నాయక్,బాబు రామ్ నాయక్, శుభాస్ నాయక్, ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్, ఎస్సై నరసింహా,సంజీవ బీసీ వెల్ఫేర్, హెచ్ డబ్ల్యు ఓ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసి ఆర్థిక లబ్ది పొందండి

**మ్యూచువల్ ఫండ్స్ లో ప్రతి రోజు ప్రతి రూపాయి మీ కోసం పనిచేస్తుంది. సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుల్ బెయింగ్ ఇన్వెస్ట్ మెంట్ కార్యాలయాన్ని ప్రారంభించిన కల్లేపల్లి హరి కృష్ణ..**

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:- నిరుపేదల నుంచి ధనవంతుల వరకు అన్ని వర్గాల ప్రజలు మ్యూచువల్ ఫండ్స్ లో ఇన్వెస్ట్ మెంట్ చేసి ఆర్థిక లబ్ది పొందాలని బుల్ బేయింగ్ ఇన్వెస్ట్ మెంట్స్ సీఈవో కల్లెపల్లి హరి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యా నగర్ రోడ్ నం.1 లో బుల్ బేయింగ్ ఇన్వెస్ట్ మెంట్స్ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. లండన్ లో పనిచేసిన తాను స్వదేశంలో స్వంతంగా కంపెనీ పెట్టాలనే ఆలోచనతో బుల్ బియింగ్ ఇన్వెస్ట్ మెంట్ ప్రారంభించినట్లు తెలిపారు. పెద్ద పెద్ద కంపెనీల ముచువల్ ఫండ్స్ లలో ప్రజలు ఇన్వెస్ట్ మెంట్ చేస్తే ఆర్థిక లబ్ది పొందే అవకాశం ఉంటుందన్నారు. ఇలా చాలా మ్యూచువల్ ఫండ్స్ స్కీమ్ లు ఉంటాయని అందులో సరైన వాటిని ఎంపిక చేసి పెట్టుబడిదారుడికి ఆర్థికలబ్ది చేకూర్చేలా తాము సహకరిస్తామన్నారు. మనం పెట్టే ప్రతి రూపాయి మనకోసం పనిచేస్తుందని పిల్లల విద్య, వివాహం, రిటైర్‌మెంట్, దృష్ట్యా మ్యూచువల్ ఫండ్స్ లో ఇన్వెస్ట్ మెంట్ చేయడం మంచిదన్నారు. మ్యూచువల్ ఫండ్స్ లలో పెట్టుబడి పెట్టేందుకు 6వెల స్కీమ్ లు ఉంటాయని ఇందులో మంచి స్కీంను తాము ఎంపిక చేస్తామన్నారు. మన స్తోమతను బట్టి మనం ఎంత కడితే అంతకు అంత డబ్బులు వస్తాయని అన్నారు. ఇతర వివరాలకు విద్యానగర్ లోని తమ కార్యాలయంలో సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యాలయాన్ని గ్రేస్ మినిస్ట్రీస్ ఫాదర్ ఏసురత్నం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గండూరి కృపాకర్, డాక్టర్ రమేష్, వర్దెల్లి బుచ్చి రాములు, కళ్ళెపెల్లి మహేశ్వరి దశరథ, శేషగాని నరేష్ గౌడ్, సంతోష్ శర్మ, వేణు బలరాం, శ్రవణ్ కుమార్, నగేష్, నారాయణ, శ్రీకాంత్,ప్రసాద్, బీమ్, శబరి, రాంబాబు, మహేష్, శివ,సతీష్, సవెందర్,బాలు, సామ్రాట్ తదితరులు ఉన్నారు.

# దీపావళి పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలి

**బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లానాయకులు మునగాల సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ,పద్మా దంపతులు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 30

మునగాల: మునగాల బి.ఆర్.ఎస్. జిల్లానాయకులు మునగాల సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, పద్మా, దంపతులు మండల ప్రజలకు దీపాల పండుగైన దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ, దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు తమ ఇళ్లను దీపాలతో అలంకరించి ఆనందంగా పండుగను జరుపుకోవాలని ఈ పండుగ సందర్భంగా ప్రజలు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. పండుగ వేళ బాణాసంచా పేల్చే సందర్భాల్లో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. లక్ష్మీదేవి కటాక్షంతో ప్రజలందరి జీవితాలలో నూతన వెలుగులు నిండాలని, సుఖ సంతోషాలు వెల్లివిరియాలని మనసారా కోరుకుంటున్నాను అని వారుఈసందర్భంగాఅన్నారు.

# సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సమగ్ర ఇంటింటి సర్వే పై సమీక్ష

**ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన సదస్సు**

దేవరకొండ నీలగిరి వార్త

సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ కుటుంబ సర్వే ఎన్యుమ రైటర్స్ కీలక పాత్ర పోషించాలని దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి అన్నారు. బుధవారం దేవరకొండ ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో ఎంపీడీవో డానియల్ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇంటింటికి సర్వే చేయాలని సర్వే సమగ్రంగా ఉండేటట్టు రూపకల్పన చేసుకోవాలని అందుకు సంబంధించినటువంటి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎంపీడీవో డానియల్ ఎమ్మార్వో తాసిల్దార్ సంతోష్ కిరణ్, ఎంపీ ఓ, ఏఈఓ సీనియర్ అసిస్టెంట్ మరియు తదితర అధికారులు పాల్గొన్నారు.

# మాదిగల ధర్మయుద్ధ జిల్లా సదస్సును జయప్రదం చేయండి

**ఎం.ఎస్.పి. జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 30:

మునగాల: మండలకేంద్రంలో స్థానిక గ్రంథాలయంలో ఎమ్మార్పీఎస్ ,ఎం.ఎస్.పి. మండలస్థాయిముఖ్యకార్యకర్తల సన్నాహక సమావేశం జరిగినది ఈ కార్యక్రమానికి సబాధ్యక్షత ఎం. ఎస్.పి.మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ వహించగా,ముఖ్యఅతిథులుగా ఎమ్మార్పీఎస్ %ఉ% ఎం.ఎస్.పి.జిల్లాఅధికార ప్రతినిధి, కోదాడ నియో జకవర్గ ఇన్చార్జి, ఏపూరి రాజుమాదిగ,ఎం.ఎస్.పి.జిల్లా ప్రధాన కార్యదర్శికొత్తపల్లి అంజయ్యమాదిగలుహాజరై మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిలు ఇచ్చిన తీర్పును స్వాగతించి నిండు అసెంబ్లీలో వర్గీకరణకు మేము కట్టుబడి ఉన్నామని, భారతదేశంలోనే మొట్టమొదటిగా వర్గీకరణ చేస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమల్లోకి తీసుకురాకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తూ మాదిగ జాతికి ద్రోహం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి మరో పోరాటానికి మాదిగ,ఉపకులాల ప్రజలను గ్రామ,మండల స్థాయిలో ప్రజలను సిద్ధం చేయడం కోసం వచ్చే నెల 4 న ఉమ్మడి నల్గొండ జిల్లా కేంద్రంలో జె.ఎస్.ఎమ్.ఫంక్షన్ హాల్లో నిర్వహించబోయే మాదిగలధర్మ యుద్ధమహాసభకు ముఖ్యఅతిథులుగా మహాజన నేత మందకృష్ణ మాదిగ, విచ్చేయడం జరుగుతున్నది కాబట్టి పెద్ద ఎత్తున మండల పరిధి మరియు నియోజకవర్గం నుండి జాతి ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు, ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కుక్కల కృష్ణ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లంజపల్లి శ్రీను, ఎమ్మార్పీఎస్ మండలప్రధానకార్యదర్శి కత్తి శ్రీను, గ్రామశాఖ అధ్యక్షులు గుడిపాటి పెద్ద కనకయ్య, ఉపాధ్యక్షులు జిల్లేపల్లి శ్రీకాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మునగాల పట్టణ నాయకులు వెంకన్న,లింగయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పందిరి జ్యోతి వెంకన్నకు సన్మానం

దేవరకొండ నీలగిరి వార్త

బహుజన సాహిత్య అకాడమీ ద్వారా బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు అందుకున్న దేవరకొండ పట్టణానికి చెందిన ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సొసైటీ చైర్మన్ పందిరి జ్యోతి వెంకన్న దేవరకొండ శ్రీ అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం దేవాలయంలో ఘనంగా దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి ,అధ్యక్షులు పెండెంకర్ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సోమ నరేందర్, కోశాధికారి చిలువేరు శ్రీను లు మాట్లాడుతూ పందిరి జ్యోతి వెంకన్న సేవలు వెలకట్టలేనివని ఒక మహిళగా తాను ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తూ పేద ప్రజలకు ఆపద సమయంలో విద్య వైద్యానికి సంబంధించి ఆర్థిక సహాయం అందిస్తూ సంస్థను ముందు వరసలో నిలిచి సేవలకు గాను అవార్డును పొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమ ప్రమీల, పెండెంకర్ జయంతి, సత్తయ్య,మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

## దీపావళి పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలి

**ప్రముఖ వ్యాపారవేత్త మాజీ జెడ్పిటిసి శ్రీమతి శ్రీ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ దంపతులు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: 30

మునగాలమండల ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి శ్రీమతి శ్రీ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ దంపతులు మండల ప్రజలకు దీపాల పండుగైన దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు తమ ఇళ్లను దీపాలతో అలంకరించి ఆనందంగా పండుగను జరుపుకోవాలని ఈ పండుగ సందర్భంగా ప్రజలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. పండుగ వేళ బాణాసంచా పేల్చే సందర్భాల్లో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. లక్ష్మీదేవి కటాక్షంతో ప్రజలందరి జీవితాలలో నూతన వెలుగులు నిండాలని, సుఖ సంతోషాలు వెల్లివిరియాలని మనసారా కోరుకుంటున్నాను అని వారుఈసందర్భంగాఅన్నారు.

## తెలంగాణలో చీకట్లు తొలిగి వెలుగుల కేసీఆర్ పాలన వస్తుంది

**చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి**

**శేరిలింగంపల్లి ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు**

**భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి**

**టపాకాయలు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచన**

శేరిలింగంపల్లి నీలగిరి వార్తరంగారెడ్డి జిల్లా ప్రతినిది

తెలంగాణలోనూ కాంగ్రెస్ ప్రభుత్వ చీకట్లు తొలిగి.. ప్రతి ఇంట్లో వెలుగులు నింపే కేసీఆర్ పాలన వస్తుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించింది.. అభివృద్ధితో ప్రజల్లో సంతోషం నింపాలని, కానీ రేవంత్ రెడ్డి విధ్వంస పాలనతో నగర వాసుల్లో కన్నీళ్లు, వారీ జీవితాల్లో చీకట్లు నింపుతున్నారని మండిపడ్డారు. దీపావళి పర్వదినం సందర్భంగా భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లితో పాటు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపాల పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సందర్భంగా పూజలు, నోములు భక్తిప్రపత్తులతో జరుపుకుంటారని, మిఠాయిలు, బహుమతులు పంచుకుంటారని రవీందర్ యాదవ్ అన్నారు. టపాకాయలు కాల్చేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవలసిందిగా ప్రజలను కోరారు. ప్రజలందరి ఇండ్లలో చీకట్లు తొలగిపోయి వెలుగులు ప్రసరించాలని, శుభాలు జరగాలని రవీందర్ యాదవ్ ఆకాంక్షించారు.

## చందానగర్ డివిజన్ పరిధిలో పెండింగ్ పనులను వేగవంతం చేయాలి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా ప్రతినిది

చందానగర్ డివిజన్ పరిధిలోని జరుగుతున్న అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని పెండింగ్ పనులను పూర్తి చేయాలని చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని కోరారు. డివిజన్ పరిధిలోని సత్య ఎన్ క్లేవ్ కే ఎస్ ఆర్ ఎన్ క్లేవ్,శీవాజి నగర్ కాలనిలలో వరద నీరు చేరుతుందని దాని వలన కాలని వాసులు వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారని కాలనిలలో వరద నిరు నిలవకుండా ప్రత్యేక వరద నిటి కాలువలను ఏర్పాటు చేయాలన్నారు..చందానగర్ శ్రీదేవి థియేటర్ అమిన్ పుర్ రోడ్డు పనులను వేంటనే చేపట్టాలన్నారు..

## సమగ్రాభివృద్ధి కోసం సర్వే.....

**నవంబరు 5 నుంచి 20 వరకు ఇంటింటికీ ఎన్యుమరేటర్లు**

**ఎటువంటి జీరాక్సులు ఇవ్వాల్సిన అవసరం లేదు**

**జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా ప్రతినిది

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సామాజిక ఆర్థిక విద్యా ఉద్యోగ రాజకీయ కుల గణనపై క్షేత్ర స్థాయిలో నవంబరు 5-20 ఇంటింటి సర్వేను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ఈ సర్వేను నిర్వహిస్తున్నదని ఇంటింటికీ వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించి వివరాలను అందచేయాలని కోరారు. నవంబరు 1-20 వ తేదీ వరకు జోన్ వ్యాప్తంగా 1,73,066 నివాసాలలో నిర్వహించాల్సిన సమగ్ర సర్వేపై జోనల్ కార్యాలయంలో బుధవారం ఎన్యుమరేటర్లతో జడ్సీ ఉపేందర్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోన్ పరిధిలోని నాలుగు సర్కిళ్లలో మొత్తం 2211 ఎన్యుమరేటర్లు ఈ సర్వేను చేపట్టి ఇంటింటి నుంచి పలు వివరాలను సేకరిస్తారన్నారు. ఇందుకుగాను వచ్చే నెల 1-4 వ తేదీ వరకు ఎన్యుమరేటర్లకు సమగ్ర శిక్షణను అందించి , 5 వ తేదీ నుంచి ఇంటి వద్ద తాము అందించిన ఫార్మాట్ ద్వారా వివరాల నమోదు చేపట్టాలని జడ్సీ సూచించారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు , ఓటరు కార్డు సహా ఇతర పత్రాలను ప్రజలు సిద్ధంగా ఉంచుకోవాలని , ఎన్యుమరేటర్లకు సమాచారం మాత్రమే ఇవ్వాలని, ఎటువంటి జీరాక్సు ప్రతులు ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేసారు. ఒక్కో ఎన్యుమరేటరు 150 ఇండ్ల నుంచి వివరాలను సేకరించాలని, ప్రతి పది మంది ఎన్యుమరేటర్లను ఒక పర్యవేక్షుడు ఉంటారని, వారి క్షేత్రస్థాయి వివరాల సేకరణ ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షించాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి సూచించారు. ప్రతి ఇంటిపైనా సర్వే స్టిక్కర్‌ను అతికించాలన్నారు. సర్వే పూర్తయిన అనంతరం 25 లోగా సేకరించిన వివరాలను ఆన్‌లైన్ చేసే ప్రక్రియను నిర్వహించాలన్నారు. తప్పులు లేకుండా సర్వేను పూర్తి చేసి సమగ్రమైన వివరాలను సేకరించాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ ముకుందరెడ్డి , ఇతర అధికారులు, సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలియచేసిన పి ఏ సిచైర్మన్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త, రంగారెడ్డి జిల్లా ప్రతినిది

ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ చీకటిని పారద్రోలి వెలుగు నిచ్చే దీపావళి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాక్షించారు.దీపావళి దివ్యకాంతుల వేళా అష్ట లక్ష్ములు మీ గృహములలో నెలవై మీకు సకలశుభాలను , సాహసోపేతమైన విజయాలను , సిరి సంపదలను ,సుఖసంతోషాలను , సంవృద్ధి , బోగభాగ్యలను ఎల్లవేళలా ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. అదే విధంగా భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు అని వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి అని. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి అని నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియజేసారు. అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీ రాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినపుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని చీకటిని పారదోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు అని అదేవిదంగా సుఖసంతోషాలతో , కుటుంబ సభ్యుల మధ్య అనదయకంగా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ,చిన్న పిల్లలు కాకరొత్తులు కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. లక్ష్మీనారాయణుని అనుగ్రహంతో ప్రజలందరికీ శుభం చేకూరాలని, సుఖ సంతోషాలతో ఉండలాని మనసారా ఆ భగవంతుడిని కోరుకుంటున్నాను అని ఎపి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

## మానవత్వానికి మారుపేరు లకుమారపు మల్లయ్య

**బహుజన సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత**

**జాతీయ ఉత్తమ సేవారత్న అవార్డు గ్రహీత**

**లకుమారపు మల్లయ్య**

**మట్టిలో మాణిక్యం లకుమారపు మల్లయ్య**

**శ్రీ అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో లకుమారపు మల్లయ్య ను సన్మానించిన ఆలయ కమిటీ**

దేవరకొండ నీలగిరి వార్త

బహుజన సాహిత్య అకాడమీ ద్వారా జాతీయ ఉత్తమ సేవా రత్న అవార్డు అందుకున్న దేవరకొండ పట్టణానికి చెందిన లకుమారపు మల్లయ్య ను దేవరకొండ శ్రీ అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం దేవాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి ,అధ్యక్షులు పెండెంకర్ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సోమ నరేందర్, కోశాధికారి చిలువేరు శ్రీను లు మాట్లాడుతూ లకుమారపు దేవాలయ అభివృద్ధిలో తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని సేవా తత్పరత కలిగిన మానవత్వం మూర్తిభవించిన వ్యక్తిని తెలిపారు తన కోసం కాకుండా ఇతరుల కోసం తాను ముందుండే వ్యక్తిని తెలిపారు. నిరంతరం వివిధ స్వచ్ఛంద సంస్థలు కుల సంఘాలలో వెలకట్టలేని సేవలందిస్తున్నారని తెలిపారు. ఆయనకు అందించిన అవార్డు పట్ల సంతోషాన్ని శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. భాగస్వామ్యం అవుతూ ఈ కార్యక్రమంలో సోమ ప్రమీల, పందిరి జ్యోతి వెంకన్న,పెండెంకర్ జయంతి, సత్తయ్య,మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఎదుగుదలను చూసి ఓర్వలేక హత్యాయత్నం

**ఆదిపత్య పోరుతోనే రిపోర్టర్ హత్యాయత్నం సిఐ చరమందరాజు**

**హుజూర్నగర్ పోలీస్ స్టేషన్ లో సిఐ చరమంద రాజు ప్రెస్ మీట్**

నీలగిరి వార్త పాలకీడు

పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో నివసిస్తున్న జర్నలిస్టు సందీప్ పై హత్యాయత్నం చేసిన ఆరుగురు వ్యక్తుల్ని అదుపులో తీసుకొని రిమాండ్ కు తరలించిన పోలీసులు

జర్నలిస్ట్ సందీప్ పై జరిగిన దాడి పూర్తిగా వ్యక్తిగతం సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నట్టు ఇది మతపరమైన గొడవ కాదు సందీప్ అయ్యప్ప మాలలో అని ఉండటం వలన అందరూ అలా భావిస్తున్నారు హైదరాబాద్ కొరియర్ జాబ్ చేసే సందీప్ రెండు సంవత్సరాల క్రితం జాన్పహాడ్ దర్గా వద్దకు వచ్చి అక్కడ రెండు కిరాణా షాపులు నడుపుతున్నాడు సందీప్ తండ్రి జహంగీర్ తండ్రి శంసుద్దీన్ మంచి స్నేహితులు మొదటినుండి ఇరువురి కుటుంబాలు స్నేహంగా ఉండేవి జాంగిర్ స్వతహాగా కారు డ్రైవర్ సూర్యాపేట ఎక్కువ ఉంటాడు సందీప్ సిక్స్ టీవీ రిపోర్టర్ గా పని చేస్తూ గ్రామంలో ప్రజలకు మంచి చెడులు అందుబాటులో ఉంటున్నాడు సందీప్ పేరు రావడం జాంగిర్ కు నచ్చలేదు అప్పటినుంచి మనసులో పెట్టుకున్నాడు గణేష్ ఉత్సవ స్వామి ప్లెక్సీ విషయంలో చిన్న గళాట జరిగింది నిమజ్జనం రోజు వారి పక్క గ్రామం కోమటికుంట వారితో గొడవ జరిగింది అప్పుడు సందీప్ కోమటికుంట గ్రామం వారి వైపు మాట్లాడటం జరిగింది అలా మాట్లాడటం జంగిర్ కు నచ్చలేదు ఎక్కడి నుండో వచ్చిన వాడికి పేరు వస్తుంది ఆధిపత్యం చాలా ఇస్తున్నాడు ఎలాగైనా సందీప్ ఆధిపత్యానికి తెరదించాలని భావించాడు ఈనెల 26వ తారీకున దేవుడమ్మ అలియాస్ విజయ రెడ్డి అనే ఆమె కందూరు చేస్తూ జహంగీర్ ని రమ్మని పిలిచింది ఆరోజు జహంగీర్ తన ఫ్రెండ్ పనిందర్ ను వెంటబెట్టుకొని అక్కడికి రావడం జరిగింది వచ్చాక దర్గలో దేవుని దర్శించుకుని ఫ్రెండ్స్ అందరూ కలిసి మందు తాగుతూ సందీప్ అనే వ్యక్తి ఊళ్లో చాలా రకాలుగా మనల్ని ఇబ్బంది పెడుతున్నాడని అనే విషయం గురించి చర్చించుకోవడం జరిగింది. గతంలో కూడా జరిగిన గొడవలను ప్రస్తావించడం జరిగింది. గతంలో గణేష్ విగ్రహాన్ని సందీప్ గ్రామస్తులతో దగ్గర అవుతున్నాడని తమ ప్రభల్యం తగ్గిపోతుందని కక్ష పెంచుకోవడం గణేష్ నిమజ్జనం రోజు రెండు గ్రామాల మధ్య గొడవ జరిగితే ఒక గ్రామానికి చెందిన వ్యక్తులకి సందీప్ మద్దతు తెలపడం మరో వర్గానికి నజీర్ మద్దతు తెలపడం మరికొంత గొడవకు దారితీసింది అంతేకాకుండా సందీప్ రిపోర్టర్ కావడంతో స్థానికంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయ అధికారులతో సన్నిహితంగా ఉండి తన వద్దకు వచ్చిన వారికి పనులు చేసి పెడుతుంటే తమకంటే ఎక్కువ ఎదుగుతున్నాడు కక్ష సాధింపు పెంచుకోవడం అదేతనానికి దారి తీసింది అన్నారు దీంతో సందీప్ కి ఎలాగైనా చెక్ పెట్టాలని ఆలోచనతో ఫ్రెండ్స్ అంతా మాట్లాడుకుని చర్చించి నజీర్ చికెన్ సెంటర్లో పనిచేస్తున్న సైదులు దగ్గరికి పోయి మాకు కత్తి కావాలని అడిగారు సందీప్ అనే వ్యక్తి ఇలా చేస్తున్నాడు అని చెప్పగా సైదులు అనే వ్యక్తి కూడా నేను కూడా వస్తాను అని అందరూ కలిసి సందీప్ ఇంటికి వెళ్లడం జరిగింది.సందీప్ ని ముందుగా పలకరించగా సందీప్ కూడా వారిని ఇంట్లోకి తీసుకెళ్లడం జరిగింది గ్రామ విషయాలు చర్చకు రావడంతో మాటా మాట పెరగడంతో ముందుగా అనుకున్న పథకం ప్రకారం కత్తితో సందీప్ పై దాడి చేయడం జరిగింది.వెంటనే సందీప్ గట్టిగా అరవడంతో అక్కడి వాళ్లు వచ్చి సెటర్ లేపగానే సందీప్ అక్కడ బయటకు రావడం జరిగింది. జహంగీర్ తన స్నేహితులు నుంచి పారిపోవడం జరిగింది వారి బండి ఎర్టిగా కారును పెట్రోల్ బంకు సందులో దాచిపెట్టి వెళ్లడం జరిగింది. ఈరోజు ఆ కారు కోసం వాళ్లు దర్గా దగ్గరికి రావడంతో అమ్మ దగ్గర సమాచారంతో మేము వారు ఒక ఇంట్లో ఉండంగా అక్కడికి వెళ్లి వారిని పట్టుకుని రిమాండ్ కు తరలించడం జరిగింది. ఇది కక్షపూరిత గొడవలు తప్ప రెండు మతాల మధ్య గొడవ కాదు దీనికి ఎటువంటి మత విద్వేషాలతో జరిగింది కాదని అన్నారు కొందరు సోషల్ మీడియాలో ఈ ఘటనను మరో విధంగా ప్రచారం చేయడం జరిగిందని అన్నారు అదంతా అవాస్తవం అని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొనే ఎస్సై తో పాటు హుజూర్నగర్ ఎస్ఐ బలరాంరెడ్డి పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## 59వ సదర్ సమ్మేళన కార్యక్రమం విజయవంతం చేద్దాం : భేరి రాంచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త, రంగారెడ్డి జిల్లా ప్రతినిది

శేరిలింగంపల్లి రాయదుర్గం యాదవ్ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానం కంటెస్టెడ్ ఎమ్మెల్యే భేరి రామ్ చందర్ యాదవ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాయదుర్గం దర్గా యాదవ సంఘం సభ్యులు యువజన విభాగం అధ్యక్షులు నాగపురి అశోక్ యాదవ్, దవనబోయిన కబీర్దాస్ యాదవ్, శూలం నిఖిల్ యాదవ్ చేన్నబోయిన అమర్నాథ్ యాదవ్, అల్లాడి అఖిలేష్ యాదవ్, అల్లాడి అభిషేక్ యాదవ్, మరియు యాదవ సంఘం సభ్యులు. ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి మరియు పరిసర ప్రాంతాల యాదవ సంఘం పెద్దలు యువజన నాయకులు బంధుమిత్రులు పెద్ద పెద్ద ఎత్తున తరలివచ్చి దీపావళి సదర్ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నేను వస్తున్నాను మీరు నా బంధుమిత్రులు రావాలని కోరుతున్నాను అని అన్నారు. సదర్ ఉత్సవాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు.

## ఆటోను దగ్ధం చేసిన దుండగులు- తగిన న్యాయం చేయాలని ఆటో శ్రీనివాస్ విజ్ఞప్తి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగాడ్డి జిల్లా ప్రతినిది

నీతి నిజాయితీగా అమాయకుడైన ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న శ్రీనివాస్ ఆటోను దుండగులు దగ్ధం చేశారు. గత కొంతకాలంగా ఎ.శ్రీనివాస్ తన ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే గత రాత్రి ఇంటి ముందు పార్క్ చేసిన ఆటోపై దుండగుల పెట్రోల్ చల్లి తగులబెట్టారు. ఆటో పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటన దుండిగల్ పోలిస్ స్టేషన్ పరిధిలో గల మల్లంపేటలో ఉన్న ఇందిరమ్మ పేస్ రెండు గృహ సముదాయం వద్ద జరిగింది. స్థానికులు ,బాదితుడు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం నాడు యదావిధిగా శ్రీనివాస్ తన ఆటో నడుపుకుని రాత్రి పన్నెండు గంటల ప్రాంతంలో తన ఇంటిముందు ఆటోను పార్క్ చేసి వెళ్లేవాడు. అదే రాత్రి రెండుగంటల సమయంలో దండగులు ఒక డబ్బాలో పెట్రోల్ తెచ్చుకుని ఆటోపై,ఆటో టైర్లపై చల్లి తగులబెట్టారని శ్రీనివాస్ వివరించారు. ఈ విషయం తెలియగానే వచ్చి చూడగానే అప్పటికే ఆటో పూర్తిగా దగ్ధమైందని,దండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందని త్వరలోనే దుండగులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారని ఆయన వివరించారు.

ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ స్టేట్ స్వచ్ఛ అటో టిప్పర్స్ రిక్షా డ్రైవర్స్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటి చైర్మన్ ఎత్తరి గోపి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు.

ఈ విషయంలో తక్షణం పోలీసులు దండగులను అరెస్టు చేసి ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న శ్రీనివాస్ కు తగిన న్యాయం చేయాలని ఎత్తిరి గోపి విజ్ఞప్తి చేశారు.

## వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్సీ 227513 మంది ఓటర్లుగా నమోదు ..ఆర్డీవో

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి వేములవాడ రాజేశ్వర్ వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం కి సంబంధించిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో ఎస్ఎస్ఆర్-2025 ఓటరు జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్ తేదీ:29 వ అక్టోబర్ 24 న చేయబడింది అని తెలిపారు. మొత్తం 227513 మంది ఓటర్లు గా నమోదు అయ్యారని అందులో పురుషులు 108675 స్త్రీలు 118808 మరియు థర్డ్ జెండర్ 30 మంది కలరని తెలిపారు ఈ డ్రాఫ్ట్ పబ్లికేషన్ లో పేర్ల నమోదు విషయంలో 28 వ తేదీ నవంబర్ 24వరకు అభ్యంతరాలు తీసుకోబడతాయి అని దానికి అనుగుణంగా తుది ఓటరు జాబితా 06.01.2025 న ప్రకటించ బడుతుందని తెలిపారు. అదేవిధంగా మెదక్ - నిజామాబాద్ - అదిలాబాద్ - కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించి శాసన మండలి పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల కోసం ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైందని 1 నవంబర్ 24నాటికి డిగ్రీ చదివి 3 సం. పూర్తి కాబడిన వారు ఫారం-18 ద్వారా మరియు ఉపాధ్యాయులు ఫారం-19 ద్వారా ఓటరు నమోదుకై 6వ తేదీ నవంబర్ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు ఇట్టి సమావేశమునకు రాజకీయ పార్టీల ప్రతినిధులు నిత్యానంద రావు కాంగ్రెస్ పి నరేందర్ బిఆర్ఎస్ పి.హనుమాండ్లు బిజెపి రామస్వామి గౌడ్ టీడీపీ వేములవాడ మండల తహశీల్దార్ మహేష్ కుమార్ ఎలక్షన్ నాయబ్ తహసీల్దార్ శ్రవణ్ కుమార్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక జిల్లా అధ్యక్షునిగా ఆకునూరి శంకరయ్య

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక జిల్లా అధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకో జరిగింది గ్రంథాలయ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు బొల్ల కొమురయ్య తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు యెల్ల పోశెట్టి తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు రాములు తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర ట్రెజరర్ తాళ్లపల్లి సంపత్ తాళ్లపల్లి రాజేశం గౌడ్ పడాల సత్యనారాయణ తిప్పారపు శంకర్ పోలేరు తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక ఉపాధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్ డాక్టర్ చందు తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు వరాల దేవయ్య మనవడ లక్ష్మీనారాయణ బొడ్డు నారాయణ మరియు జిల్లా నలుమూల నుంచి వచ్చిన కళాకారులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదికజిల్లా అధ్యక్షునిగా నాయిని సత్తిరెడ్డి ని మహాభారత కళాకారుల జిల్లా అధ్యక్షునిగా ఎర్ర దేవరాజు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## నల్ల నేలకు గర్వకారణం క్రీడాకారులు

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మంచిర్యాల జిల్లా మందమర్రి సింగరేణి పాఠశాల మైదానంలో డబ్ల్యూ.పి.ఎస్ అండ్ జి.ఏ ఆధ్వర్యంలో బుధవారం 60వ వార్షిక క్రీడలో నియర్ బై హాకీ టోర్నమెంట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్టోర్ ఇంచార్జి పైడి ఈశ్వర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సర్యనారాయణలు హాజరై టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో విజేతలుగా మందమర్రి గ్రూప్ మరియు రన్నర్స్ గా బెల్లంపల్లి జట్లు నిలిచాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి అండ్ ఎం.డి ఎన్.బలరాం నాయక్ ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి సంవత్సరం క్రీడలను నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు కళాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని, సీనియర్ క్రీడాకారులు సంస్థలో పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడల కార్యదర్శి కార్తీక్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్, సీనియర్ నాయకులు కంది శ్రీనివాస్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ అశోక్, బాణయ్య, గాండ్ల సంపత్, క్రీడల కోఆర్డినేటర్ ఎస్ శివ కృష్ణ, జనరల్ క్యాప్టెన్ శాఖ శ్రీనివాస్, ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మహిళ అఘోరి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని మహిళ అఘోరి దర్శించుకున్నారు. దర్శనంతరం బయటకు వస్తూ మీడియాతో మాట్లాడారు. రేపు సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి దగ్గర ఎం జరుగబోతుందో మీరు చూస్తారు వేములవాడ రాజన్న గుళ్ళో ఉన్న దర్గా ను తీసివేస్తే నే మీరు హిందువులు అవుతారని హిందూ సమాజం బాగు పడుతుందన్నారు. దర్గా తీసేవేసేందుకు నేను నా ప్రయత్నం చేస్తానాని తెలిపారు. ఒకప్పుడు కాశీలో ఉండేనాని ఇప్పుడు లేవు అన్నారు. అసలు రాజన్న గుళ్ళో దర్గా దారిద్ర్యం అవసరమా చిపిరితో కొట్టించుకోవడం అని వెంటనే తొలగించాలని అన్నారు. కాని నేను ముస్లింలను తప్పు పట్టడం లేదన్నారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి దగ్గర రేపు ఎం జరుగబోతుందో మీరు చూస్తారు కదా అంటూ 5 లీటర్ల పెట్రోల్ డబ్బతో వాహనం లో వెళ్లిపోయారు.

## ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

### కామారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నరసింహారెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా పరిధిలో బుధవారం పదవి విరమణ పొందుతున్న ఇద్దరు పోలీసు అధికారులకి అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే.నరసింహారెడ్డి ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పదవి విరమణ వీడ్కోలు సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే. నరసింహారెడ్డి మాట్లాడుతూ కోన రెడ్డి ( సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ) మరియు మధుసూదన్ రెడ్డి( సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) మొదటగా పదవి విరమణ శుభాకాంక్షలు అని తెలిపారు. పదవి విరమణ తరువాత ఏమి చేయాలి అనే దానిపై ముందస్తుగా అందరు ఒక ప్రణాళిక తయారు చేసుకోవాలి. ముందస్తు ప్రణాళిక లేనిచో మానసికంగా ఏన్నో సమస్యలు వచ్చే అవకాశము ఉంటుంది అని తెలిపారు. మనము ప్రతి రోజు ఏదో ఒక పని చేయటము వలన మనము ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. రిటైర్ మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్ని రకాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని తెపినారు. రిటైర్మెంట్ అనంతరం ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం మీ కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. మీరు పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివని , ఇక ముందు మీకు ఎలాంటి సమస్య వచ్చినా మాతో సంప్రదించండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ యాకూబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మురళి, ఆర్ఐలు నవీన్ కుమార్, కృష్ణ, సంతోష్ కుమార్, సీఐ లు మరియు ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోండి..ఆర్డీవో

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి వేములవాడ రాజేశ్వర్ అసెంబ్లీ నియోజకవర్గం కి సంబంధించిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిం చారు. దానికి అనుగుణంగా తుది ఓటరు జాబితా 06.01.2025 న ప్రకటించ బడుతుందని తెలిపారు. అదేవిధంగా మెదక్ - నిజామాబాద్ - అదిలాబాద్ - కరీంనగర్ నియోజక వర్గానికి సంబంధించి శాసన మండలి పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల కోసం ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైందని 1 నవంబర్ 24నాటికి డిగ్రీ చదివి 3 సం. పూర్తి కాబడిన వారు ఫారం-18 ద్వారా మరియు ఉపాధ్యాయులు ఫారం-19 ద్వారా ఓటరు నమోదుకై 6వ తేదీ నవంబర్ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.మైలారం రేష్మ రాణి ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్లో భాగంగా ఓటు నమోదుకై ఫామ్ 18 నింపి ఆర్డిఓ సార్ గారికి ఇవ్వడం జరిగింది. ఈ అవకాశాన్ని గ్రాడ్యుయేషన్స్ అందరూ ఉపయోగించుకోగలరని వారు చెప్పారు. ఇట్టి సమావేశమునకు రాజకీయ పార్టీల ప్రతినిధులు నిత్యానంద రావు కాంగ్రెస్ పి నరేందర్ మైలరం రాము బిఆర్ఎస్ పి.హనుమాండ్లు బిజెపి రామస్వామి గౌడ్ టీడీపీ వేములవాడ మండల తహశీల్దార్ మహేష్ కుమార్ ఎలక్షన్ నాయబ్ తహసీల్దార్ శ్రవణ్ కుమార్ లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం

- అన్నదాతకు శాపం..
- ధాన్యం రైతు గోస.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఆరుగాలం శ్రమించి పండించిన పంట అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ఆరబెట్టి కుప్పలు పోసుకొని 20 రోజులైనా కాంటా పెట్టడం లేదు... సంచి నింపడం లేదు... ఇదేమిటని అడిగితే ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు లేవు మేమేమి చేయాలంటూ స్థానిక సిబ్బంది రైతులకు చెబుతుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 419 కొలువలు కేంద్రాలు ఏర్పాటు చేయగా ఇందులో 27 ఐకేపీ, వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 392 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే వీటన్నింటిని కూడా నామమాత్రంగా ప్రారంభించారు. ఇప్పటి వరకు జిల్లాలో ఒక్క కొనుగోలు కేంద్రంలో కూడా కాంటాలు ప్రారంభించలేదంటే అధికారుల అలసత్వం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా కనీసం కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్లుల అలాట్మెంట్ కూడా ఇవ్వక పోవడం విడ్డూరంగా ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధరలు ఆటు ఉంచితే కనీసం సమయానికి కొనుగోలు చేసి రైతులను ఆదుకుందామన్న ఆలోచన ప్రభుత్వానికి, యంత్రాంగానికి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షానికి తడిసిన వారి ధాన్యం... కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టుకున్న వరి ధాన్యం మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి తడిసి ముద్దయింది. గత 20 రోజులుగా వరి కోసి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టుకోగా ఒక్కసారిగా వర్షం కురవడంతో అన్నదాత ఆగమాగం అయ్యాడు. అయినా ధాన్యం వర్షార్పణం అయింది. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి... కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకువచ్చిన ధాన్యం ఆరబెట్టుకొని కాంటాలకు సిద్ధం చేయగా వర్షానికి ధాన్యం తడిసిపోయిందని, దీనిని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని రైతులకు కోరుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వెంటనే ప్రారంభించాలి... వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అధికారులు వెంటనే కాంటాలు ప్రారంభించి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని రైతుల కోరుతున్నారు. 20 రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో కాంటాల కోసం ఎదురు చూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైస్ మిల్లులకు అలాట్మెంట్ ఇచ్చి ధాన్యం తరలించాలి... ఇప్పటి వరకు జిల్లాలోని ఏ రైస్ మిల్లుకు కూడా ధాన్యం అలాట్మెంట్ ఇవ్వలేదని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పేర్కొంటున్నారు. రైస్ మిల్లులకు అలాట్మెంట్ ఇస్తే తప్ప కాంటాలు కావని, కాంటాలు అయిన ధాన్యం రైస్ మిల్లులకు పంపడం జరుగుతుందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి రైస్ మిల్లులకు అలాట్మెంట్ కేటాయించి కేంద్రాల్లోని ధాన్యాన్ని తరలించాలని రైతులు కోరుతున్నారు.

## 11వ సారి రక్తదానం చేయడం అభినందనీయం

### సంవత్సరానికి రెండుసార్లు రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న క్యాతం వెన్నెల సృజన్.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు క్యాతం వెన్నెల సృజన్ జన్మదిన సందర్భంగా 11వసారి ఏ పాజిటివ్ రక్తాన్ని ప్రభుత్వ రక్తనిధి కేంద్రంలో అందజేయడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి జన్మదినానికి రక్తదానం చేస్తూ ప్రాణదాతగా నిలుస్తున్న రక్తదాత క్యాతం వెన్నెల సృజన్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు.ప్రతి ఒక్కరూ వారి జీవితాల్లో ప్రత్యేకమైన రోజులను పురస్కరించుకొని రక్తదానానికి ముందుకు రావాలని,ఒక రక్తదాత ఇచ్చే రక్తంతో ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చునని రక్తదానం ప్రాణదానం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు ఎరగాలని అన్నారు. దేశవ్యాప్తంగా సకాలంలో రక్తం అందక చాలామంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని మానవతా దృక్పథంతో రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది క్యాతం సిద్ధ రాములు,బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ ప్రమోద్ కుమార్ లు పాల్గొనడం జరిగింది.

## ముగ్గురు ఉద్యోగుల పదవీ విరమణ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజన్న ఆలయ ఉద్యోగ వర్గం లో పెద్దిరెడ్డి భూంరెడ్డి జూనియర్ అసిస్టెంట్ కొండం శ్రీనివాస్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ మంగమ్మ స్వీపర్ నారవేని కిషన్ స్వీపర్ విధులు నిర్వర్తిస్తూ ఈరోజు పదవీవిరమణ సందర్భంగా ఈఓ వినోద్ రెడ్డి శాలువతో సత్కరించారు అనంతరం ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలోని ఓపెన్ స్లాబ్ యందు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో మొదటగా అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు తదుపరి ఆలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ మరియు ఏఈఓ లు శ్రావణ్ జయకుమారి శ్రీనివాస్ లు మరియు ఆలయ ఉద్యోగులు పదవీవిరమణ చెందిన ఉద్యోగులకు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో ఖాళీగా ఉన్న మహిళ ఆధ్యపక పోస్టులు భర్తీ

### అర్హత పరీక్షలలో ఉత్తీర్ణులైన మెరిట్ జాబితా ఆధారంగా ఎంపిక

### నవంబర్ 2న డిఈఓ ఆఫీస్‌లో సంప్రదించాలి



//పత్రికా ప్రకటన//

సిరిసిల్ల జిల్లా లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో ఖాళీగా ఉన్న మహిళ అధ్యాపక పోస్టులను భర్తీ చేయడానికి గత సంవత్సరం జూలై- 2023 లో నిర్వహించిన అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైన మెరిట్ జాబితా ఆధారంగా ప్రస్తుతం ఖాళీగా ఉన్న సబ్జెక్ట్ పోస్టులకు ఎంపికైన 1:3 అభ్యర్థుల జాబితా http://siricilladeo.com/download/index.php వెబ్సైట్ లో ఉంచనైనది. ఎంపికైన అభ్యర్థులు తేది: 02.11.2024 రోజున జరిగే సర్టిఫికెట్ వెరిఫికేషన్ కి ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు ఒక సెట్ జిరాక్స్ తో ఉదయం 10. గంటలకు DEO ఆఫీస్ లో హాజరు కావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి A. రమేష్ కుమార్ గారు తెలియజేశారు. అభ్యర్థులకు ఏదయినా సందేహాలు ఉంటే క్రింద నంబర్లకు కాల్ చేయగలరు. హెల్ప్ డెస్క్ నంబర్స్ 9642959599, 9493111179.

SCHEDULE

| Sl. No | Activity | Dates |
|---|---|---|
| 1 | Display of General Merit List and short list (1:3) of candidates | 01.11.2024 |
| 2 | Certificate Verification for short listed (1:3) candidates | 02.11.2024 |
| 3 | Display of Tentative Provisional Selected list of candidates (1:1) | 03.11.2024 |
| 4 | Objections if any by candidates on the tentative provisional (1:1) | 04.11.2024 |
| 5 | Display of Final Provisional Selection List of Candidates | 05.11.2024 |

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల లో ఖాళీగా ఉన్న మహిళ ఆధ్యపక పోస్టులను భర్తీ చేయడానికి గత సంవత్సరం జూలైలో నిర్వహించిన అర్హత పరీక్షలలో ఉత్తీర్ణులైన మెరిట్ జాబితా ఆధారంగా ప్రస్తుతం ఖాళీగా ఉన్న సబ్జెక్టు పోస్టులకు ఎంపికైన 1:3 అభ్యర్థుల జాబితాను వెబ్సైట్లో ఉంచనైనది ఎంపికైన అభ్యర్థులు 2 వ తేదీన నవంబర్ రోజున జరిగే సర్టిఫికెట్ వెరిఫికేషన్ కి ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు ఒక సెట్ జిరాక్స్ తో ఉదయం 10 గంటలకు డిఇఓ ఆఫీసులో హాజరుకావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తెలియజేశారు అభ్యర్థులకు ఏదైనా సందేహాలు ఉంటే క్రింద నెంబర్లకు కాల్ చేయగలరని హెల్ప్ డెస్క్ నెంబర్స్ 9493111179 ఈ నెంబర్ల లో సంప్రదించవచ్చని డీఈవో రమేష్ కుమార్ తెలిపారు ఈకార్యక్రమంకేజీబీవీలఇన్చార్జిపద్మజ పాల్గొన్నారు.

## రాజన్న ఆలయం ముందు పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు సంబరాలు

### రాష్ట్ర ప్రజలపై 18,500 కోట్ల విద్యుత్ భారాన్ని పడకుండా బిఆర్ఎస్ పార్టీ చేసిన ఘనవిజయాకి సంబరాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో రాష్ట్ర ప్రజలపై 18,500 కోట్ల విద్యుత్ భారాన్ని పడకుండా బిఆర్ఎస్ పార్టీ చేసిన ఘనవిజయాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు. వేములవాడ రాజన్న ఆలయం ముందు పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరిపిన బిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సెస్ వైస్ చైర్మన్ తిరుపతి సహకార సంఘాల అధ్యక్షులు తిరుపతి రెడ్డి బండ నరసయ్య యాదవ్ పార్టీ అధ్యక్షులు గోస్కుల రవి మల్యాల దేవయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంత్ కుమార్ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్ సిరిగిరి రామచందర్ గోలి మహేశ్ నాయకులు రామతీర్థపు రాజు నీలం శేఖర్ కుమ్మరి శ్రీనివాస్ వెంగళ శ్రీకాంత్ గౌడ్ అంజని కుమార్ తదితరులు ఉన్నారు.

## మలీదు జగన్‌కు ప్రజా సంఘాల ఘన నివాళులు

**ఖమ్మం, నీలగిరి వార్త అక్టోబర్ 30:**
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 3 డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ గుండెపోటుతో మృతి చెందారు బుధవారం ఖమ్మంలో ఆయన అంత్యక్రియలను నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బానోతు బద్రు నాయక్ , కో కన్వీనర్లు జంగిపల్లి రవి , రవీందర్ నాయక్ , నాగరాజు లు జగన్ పాడే మోశారు. ఆయన భౌతిక కాయంపై వేసి నివాళులర్పించారు. వీరనారి మహిళ మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , లీగల్ అడ్వైజర్ షేక్ నజీమా , ఉపాధ్యక్షులు త్రివేణి , కార్యదర్శి బి. జ్యోతి , సహాయ కార్యదర్శి భవాని , ఉపాధ్యక్షురాలు లలిత , విజయ , భారతి నాయక్ లు జగన్ కు నివాళులు అర్పించారు.

## అన్నదాన ట్రస్ట్‌కు తన వంతుగా సహకరిస్తా

### నగర మేయర్ నీరజ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 30:**
బుధవారం 10వ డివిజన్లోని చైతన్య నగర్ లో శ్రీ ధర్మశాస్తా అన్నదాన సేవా సమితి ట్రస్ట్ ఖమ్మం వారి అన్నదాన మందిరం ప్రారంభోత్సవానికి నగర మేయర్ పునుకొల్లు నీరజ హాజరై మాల ధరించిన స్వాములకు అన్న ప్రసాదం వితరణ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మేయర్ నీరజతో శ్రీ హరి ప్రసాద్ నంబూద్రి కేరళ సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు చేయించారు అనంతరం మేయర్ నీరజ మాట్లాడుతూ శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ట్రస్ట్ నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి నిర్మిస్తున్న శ్రీ ధర్మశాస్త్ర దేవాలయానికి ఎల్లప్పుడూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని స్వాములకు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మేకల హనుమంతరావు మాట్లాడుతూ త్వరలోనే శ్రీ ధర్మశాస్తా దేవాలయం పనులు పూర్తికానున్నట్లు తెలిపారు ఈరోజు జరిగిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 650 మంది స్వాములు అయ్యప్ప స్వామి వారి అన్న ప్రసాదం స్వీకరించినట్లు ట్రస్టు కార్యదర్శి అట్లూరి మధు, కోశాధికారి టి.వి.పుల్లంరాజు తెలిపారు. ఈకార్యక్రమంలో 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపుడి రమాసతీష్, ట్రస్టు ఉపాధ్యక్షులు పొన్నం వీర వసంత కుమార్, సభ్యులు సరిపుడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు తమ ప్రాణాలు లెక్కచేయరు: ఎస్సై

**నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్30:**
శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తుంటారని,ప్రపంచమంతా నిద్రపోతున్నా తాను మాత్రమే మేల్కొని డ్యూటీ చేసేది ఒక్క పోలీసు మాత్రమే అని ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి అన్నారు.బుధవారం ఎడపల్లి మండలంలోని వడ్లేపల్లి గ్రామంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిజామాబాద్ పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... కుటుంబాన్ని, పండగలు పబ్బాలను సైతం త్యజించి ప్రజల కోసం పనిచేసే రక్షక భటుల సేవలు అనిర్వచనీ యమన్నారు.ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వస్తుందని తెలిసినా వెనుకడుగు వేయని ధీరులు పోలీసులు అని అన్నారు. అసలు పోలీసులు లేని వ్యవస్థను ఊహించలేమన్నారు. ప్రజల రక్షణ కోసం పనిచేస్తూ విధి నిర్వహణలో ఎందరో అమరులైన సంఘటనలు ఉన్నాయని అందుకే పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈమేరకు కళా బృందం ఆన్లైన్ మోసాలు గురించి అప్రమత్తంగా ఉండాలని వివరించారు,1930టోల్ ఫ్రీ నెంబరుకు సమాచారం అందించాలన్నారు. యువత గంజాయి,మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ప్రతీద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ బరువు కాదు బాధ్యత అని గుర్తించాలన్నారు. ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలని నివారించాలని సూచించారు. మహిళల భద్రత కోసం రక్షణగా నిజామాబాద్ షీ టీమ్ రక్షణ కల్పిస్తుం దన్నారు. మొబైల్ ఫోన్ దొంగిలించిన, పోగొట్టుకున్న సిఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరి చేయడం జరుగు తుందని తెలిపారు.మూడ నమ్మకాలు నమ్మవద్దు – మంత్ర తంత్రాలు పారద్రోలాలని నినందిం చారు.ప్రతి గ్రామంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాలు వల్ల గ్రామం సురక్షితంగా ఉంటుందని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు.నకిలీ ఏజెంట్ల మాయమాటలు, లేనిపోని ఆశలు, అత్యశలు చూపించి నిరుద్యోగులకు మోసం చేస్తున్నారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.సమాజంలో జరుగతున్న నేరాలు,చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కేటాయింపుకు బ్యాంక్ గ్యారంటీ తప్పనిసరి

### రైస్ మిల్లులో తాళ్ పేరుతో ధాన్యంలో కోతలు పెట్టవద్దు

### ధాన్యం కేటాయింపుపై సమీక్షించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 30:**
జిల్లాలోని రైస్ మిల్లర్లకు వరి ధాన్యం కేటాయింపు చేసేందుకు బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చూపించడం తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం కేటాయింపు, బ్యాంక్ గ్యారంటీపై మిల్లర్లతో, బ్యాంక్ అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అని అన్నారు. పౌర సరఫరాల కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా రైస్ మిల్లులకు బ్యాంకు గ్యారంటీ ఆధారంగా కేటాయింపు చేయడం జరుగుతుందని ప్రభుత్వం పాలసీ నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎటువంటి బకాయిల చరిత్ర లేని మిల్లర్లు, మిల్లింగ్ సామర్థ్యంపై 10 శాతం బ్యాంకు గ్యారంటీ/ 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్, గతంలో బకాయిలు ఉండి సకాలంలో పెనాల్టీతో సహా చెల్లించిన మిల్లర్లు 20 శాతం బ్యాంకు గ్యారంటీ/ 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్, వంద శాతం బకాయిలు చెల్లించి 25 శాతం పెనాల్టీతో డిఫాల్ట్ ఉన్న మిల్లర్లు 25 శాతం బ్యాంకు గ్యారంటీ/ 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ చూపెట్టాల్సి ఉంటుందని అన్నారు. రైస్ మిల్లులకు ధాన్యం మొత్తం కేటాయింపుల ప్రకారం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరిగా తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం శుభ్రం చేయకుండా కొనుగోలు చేయవద్దని ఆదేశాలు జారీ చేశామని, మిల్లుల వద్ద తాళ్ పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లుల వద్ద హామాలీల కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు. నాణ్యమైన ధాన్యానికి కూడా కోతలు విధించాలని ప్రయత్నిస్తే మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో అధికంగా ధాన్యం కొనుగోలు కూడా లేదని, మనపై అధికంగా ఒత్తిడి లేకపోయినా ఆశించిన స్థాయిలో పని చేయడం లేదని అన్నారు. ఖమ్మం, మహబూబాబాద్, కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి గోడౌన్ స్పేస్ ఉన్నందున, ముందుగా ఖమ్మం జిల్లా స్పేస్, ఎఫ్.సి.ఐ. అలాట్మెంట్ జరిగేలా చూడాలని అన్నారు. మిల్లుల వద్ద ఉన్న గన్ని బ్యాగులు కొనుగోలు కేంద్రాలకు త్వరగా అందజేయాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాలకు దగ్గర్లోని రైస్ మిల్లులకు ధాన్యం ట్యాగింగ్ చేయాలని, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం ఎప్పుడు, ఎంత వస్తుందో ప్రణాళిక తయారు చేసుకొని దాని ప్రకారం సన్నద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సకల ఉద్యోగుల, సమ్మేళనం, సమారాధనను విజయవంతం చేయండి

### అతిథులకు అసౌకర్యం కలిగించొద్దు

### కార్యక్రమం అసాంతం అప్రమత్తతతో ఉండాలి

### జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 30:**
నవంబర్ నెల 3వ తేదీన జరిగే ఉద్యోగుల సమ్మేళనం, వనసమారాధన కార్యక్రమం నిర్వహించే తోటను జేఏసీ సెక్రటేరీ జనరల్ ఏలూరి సందర్శించారు. బుధవారం హైదరాబాద్ నుండి వచ్చిన అయన 3వ తేదీ జరిగే కార్యక్రమ వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరణ కొద్దిసేపు విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అయన భారీ ఎత్తున చేయ తలపెట్టిన కార్యక్రమాల వివరాలు వెల్లడించారు. ముఖ్యంగా ప్రధాన వేదిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు వేరే మరొక వేదిక ను ఏర్పాటు చేశామన్నారు. ఆసక్తి కలిగిన ఉద్యోగ క్రీడాకారులకోసం పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆసక్తి కలిగిన క్రీడాకారులైన ఉద్యోగుల కోసం అనేక విభాగాల్లో పలు రకాల క్రీడాలు సైతం ఏర్పాటు చేసిన్నట్టు ఏలూరి వివరించారు. అలాగే ముఖ్య అతిథులు, విశిష్ట అతిథిలు, జిల్లా అధికారులు, ఇతర ఉన్నంత ధికారులు, మంత్రులు, ఎం ఎల్ ఏ లు వంటి వారిని ఆహ్వానించడం ముగిసిందన్నారు. ఆ రోజు జరిగే కార్యక్రమానికి వచ్చిన వారిని సాధారంగా ఆహ్వానించేందుకు ప్రత్యేక బృందలను కేటాయినిన్నట్టు చెప్పారు. ముఖ్యగా భోజనాలు, పార్కింగు, బస వంటి కార్యక్రమాలకు సైతం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన్నట్టు వివరించారు. అత్యంత ఘనంగా జరిగే కార్యక్రమం ఐనందున ఎక్కడ లోటు లేకుండా చూసుకోవాల్సిన భాద్యత నిర్వాహకుల్లపై ఉందని ప్రతీ ఒక్కరూ భాద్యతగా వ్యవహారించాలని కోరారు. ఉమ్మడి జిల్లా వ్యాపితంగా ఉన్న అన్ని కేడర్ల ఉద్యిగులు కుటుంబాలతో పాటు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా టీజీవో జిల్లా అధ్యక్షులు కస్థాల సత్య నారాయణ, కార్యదర్శి మోదుగు వేలాద్రి, టి ఎన్ జి ఓస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, జస్ ఎస్ జయపాల్, కొమరగిరి దుర్గాప్రసాద్ , గంగవరపు బాలకృష్ణ, ఎర్రా రమేష్, తాల్లూరి శ్రీకాంత్, సగ్గుర్తి ప్రకాశరవు, ముఖీద్ పాల్గొన్నారు.

## ఐక్యతను చాటే వనసమారాధనను జయప్రదం చేయండి

### మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలి

### జేఏసీ మహిళా నేతల పిలుపు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్30:**
ఐక్యతను చాటే ఉద్యోగుల సమ్మేళనం, వనసమారాధనను విజయవంతం చేయాల్సిందిగా జేఏసీ మహిళా విభాగం నేతలు పిలుపునిచ్చారు. బుధవారం టీఎన్జీవో భవన్ లో విలెఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కుల వన భోజనాలకు విరుద్ధంగా జరుగుతున్నా సకల ఉద్యోగుల సమ్మేళనం, వన సమారాధన కార్యక్రమం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. నిరంతరం వత్తిడికి లోనియ్యే మహిళలకు వనసమారాధన వంటి కార్యక్రమాలు అటవిడుపుగా ఉంటాయని మహిళా సంఘాల నేతలు అన్నారు. ముఖ్యంగా ఇప్పటి వరకు ఎన్నడూ జరగని రీతిగా ఖమ్మంలో జరుగుతున్న వనసమారా ధన కార్యక్రమం పట్ల మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. మహిళలకోసం రూపొందించిన క్రీడా పోటీల్లో మహిళలు అన్ని విభాగాల్లో పోటీచేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జేఏసీ నేతలు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు ఆయా కార్యావర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతీ మహిళా ఉద్యోగి విధిగా పాల్గొని ప్రతిష్టాత్మకంగా జరిగే కార్యక్రమం విధిగా పాల్గొనాలని కోరారు. విలేఖరుల సమావేశంలో జి ఉష శ్రీ, , పి సుధా రాణి, ఎస్ లలిత కుమారి, జి లలితమ్మ, కె పద్మజ, సి హెచ్ రోజా, స్వరూప, నాగమణి, షమ్మీ, శ్వేత, జి రమ, కె సుధా, ఎన్ విజయ, ఎస్ భవాని, పద్మ, పి చంద్రకళ, జి లావణ్య, టి భవాని, కేశవ లక్ష్మి, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

### ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం (తల్లాడ), నీలగిరి వార్త అక్టోబర్ 30:**
విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సూచించారు. తల్లాడ లోని బాల భారతి విద్యాలయాన్ని బుధవారం సందర్శించారు. పాఠశాలలో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలతో కలిసి ఎంపీ దీపావళి వేడుక జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వీస్‌లో రిమార్క్ లేకుండా నిరమణ పొందడం గొప్ప విషయం

### అదనపు డిసిపి (అడ్మిన్) బీ. కోటేశ్వరరావు

### ఏఆర్ ఎస్ఐ లు లింగన్న, స్టీవెన్ ఎడ్విన్ లకు ఘనంగా వీడ్కోలు

**నీలగిరి వార్త అక్టోబర్ 30:**
పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బంది ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వహిస్తూ ఎలాంటి రిమార్కు లేకుండా పదవి విరమణ పొందడం చాలా గొప్ప విషయమని నిజామాబాద్ అదనపు డీసీపీ అడ్మిన్ బి. కోటేశ్వరరావు అన్నారు. నిజామాబాద్ పోలీస్ శాఖలో అక్టోబర్ 31న పదవి విరమణ పొందిన, స్వచ్ఛంద పదవి విరమణ చేసినవారికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏ ఆర్ ఎస్ ఐ గా 40 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న జి. లింగన్న, ఎ.ఆర్. ఎస్.ఐ గా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో 39 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకుని స్వచ్ఛంద పదవి విరమణ పొందిన బండి స్టీవెన్ ఎడ్విన్ వీరికి శాలువలతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ సర్టిఫికేట్, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు డి.సి.పి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని మీరు పోలీసు శాఖకు కు చేసిన సేవలు ఎంతో ఘననీయమని ప్రశంసించారు. పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చినా ఎల్లవేళల సహాయపడుతామని అన్నారు. అదేవిధంగా మీ కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తు భాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో అదనపు పోలీస్ కమీషనర్ (లా అండ్ ఆర్డర్) బస్వారెడ్డి, అదనపు పోలీస్ కమీషనర్ (ఎ.ఆర్) శంకర్ నాయక్, ఆర్మూడ్ రిజర్వు ఎ.సి.పి నాగయ్య, పోలీస్ కార్యాలయం ఆఫీస్ సూపరింటెండెంట్లు శంకర్, బషీర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, రిజర్వు ఇన్స్ పెక్టర్స్, పదవి విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాలు వార్డులు సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలి

### దక్షణకాశిగా పేరుగాంచిన వేములవాడ పట్టణంలో విజిబుల్ పోలీసింగ్ పై దృష్టిసారించాలి..

### వేములవాడ పట్టణ పోలీస్ అధికారుల సిబ్బంది పని తీరు భేష్.

### వార్షిక తనిఖీల్లో భాగంగా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలని,దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విజిబుల్ పోలీసింగ్ పై దృష్టిసారించాలని, విలేజ్ పోలీస్ అధికారులు స్టేషన్ పరిధిలోని గ్రామాలు, వార్డులు పర్యటిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని,పెండింగ్లో ఉన్న కేసులు,పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు,శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న జాగ్రత్తలపై అధికారులను అడిగి తెలుసుకొని పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేసిన జిల్లా ఎస్పీ.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5%o% అమలు చేసిన తీరు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క డ్యూటీల గురించి అడిగి తెలుసుకుని రికార్డ్ రూమ్ రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు.
అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ...
అధికారులు సిబ్బంది బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తరచు గ్రామాలు, వార్డులు పర్యటిస్తూ ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నతాధికారులు తెలిసేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు.దక్షణకాశిగా పేరుగాంచిన వేములవాడ పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా వివిధ ప్రాంతాల నుండి శ్రీ రాజరాజేశ్వర దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా విజిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ స్టేషన్ పరిధిలోని రౌడి షీటర్స్ హిస్టరీ షీటర్స్ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా కఠినతరం చేయాలన్నారు రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ డ్రంక్ అండ్ డ్రైవ్ లు ఏర్పాటు చేయాలని, గంజాయి కిట్ల సహాయంతో అనుమానిత వ్యక్తులకు టెస్ట్ లు నిర్వహించాలని జిల్లాలో గంజాయి నివారణకు పకడ్బందీగా చర్యలు చెపడుతున్నామని గంజాయి కి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి లేదా డయల్100 కి సమాచారం అందించాలన్నారు ఎస్పీ వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి పట్టణ సి.ఐ వీరప్రసాద్ ఎస్ఐ రమేష్ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు పోలీస్ సిబ్బంది ఉన్నారు.